
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 04, ఆగష్టు 2024 16 పేజీలు



# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :* రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో రూ. కోటితో



16లో...

# ఇరుకు గదుల పాలన ఇంకెన్నాళ్ళు

- పల్లె ప్రజానీకానికి తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిపోతున్న గ్రామపంచాయతీ భవనాలు
- నిధులు లేక అద్దె భవనాల్లో పంచాయతీ సేవలు

*భువనగిరి, ప్రభాతవార్త :* పల్లె ప్రజానీకానికి మెరుగైన సేవలందించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీల ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. 2019 ఎన్నికలకు ముందు ఉమ్మడి జిల్లాలో అనేక మదిరె గ్రామాలు, తాండాలు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో ఆరేండ్లు

16లో...



- తీరని ఆకలి మంటలు
- ఈ విద్యా సంవత్సరం ప్రారంభించని ప్రభుత్వం
- ఆదేశాలు జారీ కాలేదంటున్న అధికారులు
- అమలు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రుల డిమాండ్

9 వ పేజీలో..



# ఆగిన అల్పాహారం

*ప్రభాతవార్త, సూర్యాపేట:* ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు, పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వము అనేక చర్యలను తీసుకుంటుంది. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా మౌలిక సౌకర్యాలను కల్పించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పక్కా భవనాల నిర్మాణంతో పాటు పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టారు. ఇప్పటికీ పనులు కొనసాగుతున్నాయి. హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీంతో కొంతమేరకు హాజరు శాతం పెరిగింది. నేపథ్యంలో గత ప్రభుత్వం మరో అడుగు

2లో...

# ఓ యువత ఆలోచించి అడుగేయ్....




- ఇంటర్నేషనల్ కంపెనీలంటూ ఫేక్ ప్రచారం
- మా కంపెనీలో పని చేస్తే దశ తిరగడం ఖాయం అంటూ కహానీలు
- ఆన్‌లైన్లో తప్ప కనిపించని ప్రైవేట్ సంస్థలు
- మోసపోతున్న నిరుద్యోగ యువత
- ఇంటలిజెన్స్ పర్యవేక్షణ లోపమా...
- నకిలిగాళ్ల టాలెంట్‌కు నిదర్శనమా...

*చింతపల్లి, ప్రభాతవార్త:* ప్రస్తుతం సమాజంలో పూటకో నకిలీ సంస్థ పుట్టుకొస్తూ ఆకర్షణీయమైన ప్రకట నలతో యువతను ట్రాప్ చేస్తూ ఘరానా మోసాలకు పాల్పడుతున్న సంస్థలకు కొదవ లేదు. ఆ సంస్థలు ఇచ్చే ప్రకటనలకు ఆకర్షితులై నకిలీ సంస్థల్లో చేరి తమ ఉజ్వల

2లో...

### అంతా అయోమయమే ..?

- వీడని చిక్కుముడులు, తొలగని సమస్యలు
- దాటవేసే ధోరణి అవలంబిస్తున్న అధికారులు

# రూ.2లక్షలు దాటిన రుణాన్ని వడ్డీతో చెల్లించాల్సిందేనా ?




*గుండాల, ప్రభాతవార్త :* డిశంబర్ 9, 2023 నాటికి రూ.2లక్షలు దాటిన పంట రుణానికి నేటి వరకు వడ్డీతో సహా తిరిగి రుణాన్ని చెల్లించాల్సిందేనని వ్యవసాయ శాఖ అధికారులు తేల్చి చెపుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రుణమాఫీ పథకానికి పచ్చజెండా ఊపీ ఇప్పటికే లక్షలోపు ఒక దఫా, రూ.2.5లక్షల లోపు రుణాలున్న రైతులకు మరో దఫా రుణమాఫీ నిధులను విడుదల చేసింది. ఇదిలా ఉండగా రూ.2లక్షల లోపు పంట రుణాలు కలిగిన రైతులందరికి ఆగష్టు 15లోపు మాఫీ చేస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చారు. ఈ

# అధికారుల ఆదేశాలు లేకుండా స్కూల్ మూసివేత

2లో..

- అక్కడ పని చేసే టీచర్‌ను వేరే చోటికి డిప్యుటేషన్
- మరోచోట ఉన్న ఒక్క టీచర్‌ను ట్రైనింగ్‌కు పంపి స్కూల్‌కు తాళం
- వివరణ కోరేందుకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌కు కాల్ చేస్తే ఎంఈవోను అడగండని సమాధానం
- చింతపల్లి మండలంలో చిత్రమైన ప్రభుత్వ చదువులు

*చింతపల్లి, ప్రభాతవార్త:* నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో సర్కార్ బడులు సాగుతున్న



# అధికారుల ఆదేశాలు లేకుండా స్కూల్ మూసివేత

మొదటి పేజీ తరువాయి

తీరు చూస్తే ఎవరికైనా మతి పోవాల్సిందే ఒక్కో చోట ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండానే స్కూల్ మూసివేస్తే, మరోచోట ఉన్నఒక్క టీచర్‌ను ట్రైనింగ్ ఇచ్చేందుకు పంపి పాఠశాలకు తాళం వేశారు. ఇదేంటని కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌ను (నోడల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న) వివరణ కోరేందరకు వార్త విలేకరి కాల్ చేస్తే ఆ విషయం ఎంఈవోను అడగండి, ఇంకోసారి అడగొద్దంటూ సమాధానం ఇవ్వడం గమనార్హం. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలం కొర్రమాన్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని డిప్యుటేషన్‌పై కుర్మేడ్ గేట్ ప్రాథమిక పాఠశాలకు పంపి, జిల్లా అధికారుల ఆదేశాలు లేకుండానే కొర్రమాన్‌సింగ్ తండా పాఠశాలను మూసివేశారు. నర్సింహాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏకైక హెడ్మాస్టర్ కృష్ణారెడ్డిని గురువారం టీచర్లకు తెలుగులో మెలకువలు నేర్పడానికి ట్రైనింగ్ కోసం పంపి పాఠశాలకు తాళం వేశారు. ఈ విషయమై కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ,నోడల్ అధికారి అంజయ్యను చింతపల్లి వార్త విలేఖరి ఫోన్‌లో సంప్రదించగా, అదంతా ఎంఈవోను అడగాలంటూ ఉచిత సలహా ఇస్తూనే ఇంకోసారి తనకు కాల్ చేయవద్దని కాల్ కట్



చేయడంపై సర్కార్ చదువుల పట్ల అధికారుల చిత్తశుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఏదైనా పాఠశాలలో ఒక్కరే టీచర్ ఉండి ఎక్కడికైనా వెళ్లినా లీవ్ పెట్టినా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రత్యామ్నాయంగా ఒకరిని పంపాలి, కానీ స్కూల్‌కు తాళం వేంయడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, తక్కెళపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటిగా విధులు న్విహించే ఇంద్రసేనారెడ్డిని విటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




ప్రధానో పాధ్యాయురాలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆడపాల వాణి ఎస్సీ ఆర్టీలో విధులకు పంపిస్తున్నారు. గత సంవత్సరం డిఈవో ప్రొసీడింగ్స్‌తో ఇంద్రసేనా రెడ్డిని డిప్యుటేషన్‌పై కేవలం ఉపాధ్యాయుల జీతాలు చేయడం కోసం నియమించారు. కానీ ఈ సంవత్సరం జిల్లా అధికారుల ఆదేశాలు లేకుండా ఒక ఎస్జీటి టీచర్ తక్కెళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జీతాలు తీసుకుంటూ విటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే విషయంపై ఎంఈవోను వివరణ కోరగా గత విద్యా సంవత్సరం డిఈవో ఆదేశాలమేరకే డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించాడు. ఈ సంవత్సరం ఎటువంటి ఆదేశాలు లేకున్నా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అడపాల వాణి పర్మిషన్లు తీసుకుంటామని తెలియజేయడం వల్ల అతను అలాగే విధులు నిర్వహిస్తున్నాడని తెలపడం కొసమెరుపు.

**కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నోడల్ ఆఫీసర్‌గా పని చేయవచ్చా....**

చింతపల్లి మండలంలో ప్రభుత్వ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారై ఉపా ద్యాయుల ఇష్టానుసారంగా విధులకు వాడుకుంటున్నారనే ఆరోపణలు విని పిస్తున్నాయి. 6 మండలాలకు ఒక్కరే ఎంఈవో ఉండటంతో విధి నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారున. పని వత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఒకవేళ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అసిస్టెంట్ ఎంఈవోగా బాధ్యతలు తీసుకోవచ్చు. కానీ ఇక్కడ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నోడల్ అధికారిగా విధులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సదరు అధికారికి ఒక రిపోర్టర్ ఇదెలా సాధ్యమని ప్రశ్నించగా, సమాధానం ఇవ్వకుండా నీకు చెప్పాల్సిన అవసరం లేదని దురుసుగా ప్రవర్తించడం విద్యావ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని మండల విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని పలువరురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# రూ.2లక్షలు దాటిన రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సిందేనా ?

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా ... ఆశయం ఎంతో మంచిదైనప్పటికి సాంకేతిక చిక్కులు, తోడవ్వడంతో రూ.లక్షలోపు పంట రుణాలు పొందిన రైతుల సమస్యలనే తొలగించకపోతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి రెండవ విడతలో చోటుచేసుకుంది. కాగా ... డిశంబర్ 9, 2023 తరువాత రూ.2లక్షలకు పైగా ఉన్నా రుణాలతో పాటు రూ.2లక్షల రుణానికి వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని వ్యవసాయ శాఖ అధికారులు అన్నదాతలకు తేల్చి చెపుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా మాఫీ నిధులను జమ చేసి సకాలంలో రుణాలను రెన్యూవల్ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా డిశంబర్ 9 నుంచి రెన్యువల్ చేసే నాటికి రుణమాఫీలోకి వచ్చిన రాయితీ నిధులకు వడ్డీ చెల్లింపులను బ్యాంకర్లు తెలివిగా రైతుల నుంచి వసూలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాస్తవంగా ఏ రైతుకు ఎంత వడ్డీ పంట రుణాల్లో మినహాయించుకుంటున్నారో రైతులకు బ్యాంకర్లు స్పష్టత ఇవ్వడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రెండు దఫాల విడుదల అయిన రుణమాఫీ నిధుల్లో రైతుల అప్పు ఖాతాలో జమ చేసి పంట రుణాలను రెన్యువల్ చేసే సందర్భంలో గత 8 మాసాలకు సంబంధించిన మాఫీ అయిన రుణానికి నేటి వరకు వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా రూ.2లక్షలకు పైన ఉన్న కుటుంబాలు వేరువేరు బ్యాంకు ఖాతాలో కుటుంబసభ్యులు పంట రుణాలు పొందారు. ఏ రైతు, ఏ బ్యాంకుకు వెళ్ళి ఎలా పరిధి దాటి ఉన్న రుణాన్ని ఎలా చెల్లించాలో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వకుండా గంపగుత్తగా రూ.2లక్షలు దాటిన రుణాన్ని చెల్లిస్తేనే రుణమాఫీ జాబితాలో లబ్ధిదారుల పేర్లు వస్తాయంటూ క్షేత్రస్థాయిలోని వ్యవసాయ అధికారులు కరాకండిగా తేల్చి చెపుతుండడంతో గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. రుణమాఫీపై నెలకొన్న స్పష్టతను తొలగించాల్సిన అధికారులు రుణమాఫీ జాబితాలో చోటు చేసుకున్న తప్పులను సవరణ చేయడానికి నేటికి విధివిధానాలను ఖరారు చేయకపోతుండడంతో తొలివిడత, మలివిడత జారీ చేసిన మాఫీ జాబితాలో చోటు దక్కని అనేకమంది రైతులు నిత్యం అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. ఇంతటి సమస్యల సుడిగుండంల నడుమ కొట్టుమిట్లాడుతున్న వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సిన అధికార యంత్రంగానికే స్పష్టమైన అవగాహన లేనట్లు దాటవేసే దోరణి అవలంబిస్తున్నారని పలువురు రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. రూ.2లక్షల రుణమాఫీ నిధులు పొందాలంటే రూ.2లక్షలకు పైన ఉన్న రుణాలను ఏ తేదీలోపు ఎక్కడ చెల్లించాలో స్పష్టత ఇవ్వకుండా అటు బ్యాంకర్లు, ఇటు వ్యవసాయ శాఖ అధికారులు దాటవేసే సమాధానాలు చెపుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తొలి, మలివిడతలో నెలకొన్న సాంకేతిక సమస్యలను ఎడిట్ ఆప్షన్‌ల ద్వారా సరిచేసి రూ.2లక్షలు దాటి పంట రుణాలు పొందిన రైతు కుటుంబాలు ఎక్కడ ఎలా చెల్లిస్తే రూ.2లక్షల మాఫీ నిధులు ఎలా ప్రయోజనం పొందగలుగుతారో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అవయవదానం పునర్జన్మతో సమానం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త*

అవయవదాన దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వాసవి క్లబ్ సహకారంతో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐపిసి డైమండ్ నేత్రనిధి నిర్వాహకులు మిట్టపల్లి విజయభాస్కర్ జిల్లా అవయవదానం కన్వీనర్ ఉప్పల రాంనరేష్‌లు మాట్లాడుతూ అవయవదానంతో చనిపోయిన వారు బ్రతికి ఉన్న కొంత మందికి తిరిగి అవయవాలు ఇచ్చి మరణం తర్వాత జీవనం అందించిన వారవుతారని అన్నారు. చనిపోయిన వ్యక్తి 6 గంటల్లోపు నేత్రాలను దానం చేస్తే చూపు లేనివారికి చూపును అందించిన వారవుతారనిఅన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, అధ్యా ్యపకులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఓ యువత ఆలోచించి అడుగేయ్

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తును కోల్పోతున్న యువత వేలల్లో కనిపిస్తారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నా యువత మళ్లి మళ్లీ మోసపోతూ వెలుగులోకి వచ్చేవి కొన్ని రానివి ఇంకా ఎన్నో.. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో వెలుగులోకి వచ్చి ప్రచారం చేస్తున్న ఒక సంస్థ ఆకర్షణలో పడి మండల యువత మోసపోయే అవకాశం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగ భూతాన్ని ఆదునుగా చేసుకొని కొన్ని నకిలీ సంస్థలు పుట్టుకొచ్చి యువతయొక్క బలహీనతలను ఆసరాగా చేసుకొని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. తమ జీవనోపాధికొరకు ముందు వెనుక ఆలోచించకుండా నకిలీ సంస్థలను కూడా ఈజీగా నమ్మే దుస్థితి ఏర్పడింది. ఈ కోణంలోనే చింతపల్లి మండలంలో వెలసిన ప్రైవేట్ సంస్థ యువతను ఆకర్షించడంలో విజయవంతం అయిందని చెప్పవచ్చు .ఉపాధి దొరుకుతుందని ఆశతో నిరుద్యోగులు ఆ ప్రైవేట్ సంస్థ పెట్టే విపరీతమైన షరతులకు సైతం తలొగ్గి సంస్థలో చేరుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో చేర్చుకునేందుకు యువతి, యువకులను ప్రతి నెలా రన్నింగ్ పోటీలు నిర్వహించడంపై సర్వత్రా విస్మయం కలిగిస్తోంది. సదరు రన్నింగ్ పోటీల్లో నెగ్గిన యువతి యువకులు మొదటి నెల వేతనం తీసుకున్నా మరో నెల రన్నింగ్ పరీక్షలో నెగ్గకపోతే జీతం వస్తుందా లేదా అనే భయాంధోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే చేసే ఉద్యోగానికి భద్రత లేదని తెలిసినా యువత నకిఈ సంస్థలను ఆశ్రయించడం నిరుద్యోగ భారతానికి నిదర్శనమని చెప్పవచ్చు. ఈ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో దేవరకొండ నియోజకవర్గంలో రెండు మండలాల్లో మాత్రమే సంస్థలను ఏర్పాటు చేసి సంట్రల్ పర్మిషన్ పేరుతో 25 వేల రూపాయల వేతనం చెల్లిస్తున్నారని, కార్లు ,బైకులు, సెల్‌ఫోన్‌లు ఆకర్షణీయమైన బహుమతులను అందజేస్తూ వారిని గుప్పెట్లో పెట్టుకుని సంస్థ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇటీవల సంస్థలో పని చేస్తున్న ఒక ఉద్యోగిని నానా బూతులు తిట్టడంతో ఆ యువతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. అదేవిదంగా ఈ సంస్థ నిర్వహించే శారీరక పోటీలకు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తుండటంతో స్థానిక పోలీసులు అడ్డుకుంటున్నట్లు టాక్. ఏది ఏమైనా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న సదరు యాజమాన్యం ఉద్యోగులకు భద్రత కల్పించాలని ,అదేవిదంగా ప్రతి నెల రన్నింగ్ పరీక్షలు నిర్వహించి నెగ్గనివారిని తొలగించడం సరికాదని అంటున్నారు. ఇదిలా ఉంటే ఏది నకిలీ, ఉది నిజం అనే విషయాన్ని గుర్తించి యువత తమ జీవన గమ్యాన్ని మంచి మార్గంలో పయనించడం కోసం ఆలోచించి అడుగేయాలని సూచిస్తున్నారు. మరి ఇలాంటి సంస్థలు అసిలీవా, నకిలీవా కనిపెట్టడంతో ఇంటలీజెన్స్ వైఫల్యం ఉందా లేక యువత ముందు చూపు లేకుండా నిర్ణయం తీసుకుని మోసపోతున్నారా అనేది మిలియన్‌డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది.

# మంద కృష్ణ మాదిగ పోరాటం, మోడీ కృషి వల్ల త్వరలో ఎస్సీ వర్గీకరణ

**- బిజెపి నల్లగొండ పార్లమెంట్ ఇంఛార్జ్ శానంపూడి సైదిరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త*

మంద కృష్ణ మాదిగ పోరాటం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషి వల్ల త్వరలో ఎసీ ్స వర్గీకరణ సాధ్యం కానుందని బిజెపి నల్లగొండ పార్లమెంట్ ఇంఛార్జ్ శా నంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో ఆయన నివాసగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం వల్ల ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ త్వరలోనే అమలయ్యే అవకాశం ఉందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు నిధులు వస్తునా ్నయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేసిందని రేషన్ కార్డు ఆధారంగా రుణమాఫీ చేయడం ద్వారా రేషన్ కార్డులేని నిరుపేద రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ దివాళా తీయించే పరిస్థితుల్లోకి నెడుతుందన్నారు. నియోజకవర్గంలో ఇసుక, భూమాఫియాతోపాటు రేషన్ బియ్యం పక్క దారి పడుతుందని ఇందులో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరును కొంత మంది వాడుకుంటున్నట్లు అధికారులు చెపుతున్నారని దీనిపై మంత్రి స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, నాయకులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, సోమిరెడ్డి, జనిగెల శ్రీనివాస్, బెల్లంకొండ నరేష్, కంటు నాగరాజు, వెంకట శివ, హిందుజ తదితరులున్నారు.



# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా నిరంతర కృషి

: ఎస్ఈ ఇడికుడి శ్రీనాథ్

చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

వినియోగారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విద్యుత్ ఎస్ఈ ఇడికుడి శ్రీనాథ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కళ్లెం పెంటారెడ్డి నగర్‌లో విద్యుత్ వినియోగదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎండి ఆదేశాల మేరకు వినియోగదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి విద్యుత్ సరఫరాలో అవాంతరాలు, అసౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. కోతలు లేని విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కాలనీకి నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన తర్వాత తొలి సారిగా కాలనీకి వచ్చిన ఎస్ఈ శ్రీనాథ్‌ను కళ్లెం పెంటారెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎడిఈ శ్యామ్‌కుమార్, ఎఈ సతీస్,



లైన్‌మెన్ కృష్ణారెడ్డి, జెఎల్ఎం జైపాల్‌రెడ్డిలతో పాటు వినియోగదారులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, అవిశెట్టి లింగస్వామి, దర్శనపు యాదయ్య, పర్నె నర్సిరెడ్డి, బొంగు వెంకటేశం, బొక్క యాదిరెడ్డి, విక్రమ్‌రెడ్డి, శాగ మల్లారెడ్డి, రాముగౌడ్, చింతల నర్సిరెడ్డి తదితరులున్నారు.

## మోడీ, మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూల తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్డేపల్లి రాములు, పొట్ట వెంకటేశం, ముత్యాల చంద్రకాంత్, వలిగొండ యాదయ్య, సుక్క భాస్కర్, సుక్క గిరిబాబు, ఎల్లయ్య, నర్సింహా, అంజయ్య, బాలక్రిష్ణ, గోపాల్, కిషోర్, కృష్ణ, శ్రీకాంత్, సంజీవ, కిరణ్, రాములు, బిక్షపతి, కుమార్ తదితరులున్నారు. అదే విధంగా ఎఈస్స వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూల తీర్పు ఇవ్వడం పట్ల ప్రధాని మోడీ చిత్ర పటానికి బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో



పాలాభిషేకం చేశారు. వేడుకల్లో గుడెపంగ భిక్షం, బచ్చనగోని దేవేందర్, అనిల్, మల్లేశం, ఆనంద్, బీరయ్య, సూరపల్లి జవహర్, బూస శ్రీను, వెంకటేశం, గిరిబాబు, శ్రీకాంత్, మంజునాథ్‌రెడ్డి, నవీన్, సాయి, యశ్వంత్ తదితరులున్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ స్థల పరిశీలన

చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ స్థలాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు డిఈ మనోహర, ఎఇ వెన్నెలలతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న అంగన్‌వాడి పాఠశాలను సందర్శించి వివరాలను సమీక్షించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం తదితరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, దండ అరుణ్‌కుమార్, చింతల సాయిలు తదితరులున్నారు. అదే విధంగా స్థానిక 14వ వార్డులో నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను



మున్సిపల్ చైర్మన్ రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు తాడూరి పరమేష్, ఉష్కాగుల నాగరాజు, వర్కాల రవి తదితరులున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి మల్లయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.60 వేలు, మల్లేపల్లి వీరారెడ్డికి మంజూరు అయిన రూ.45 వేలు, మండలోజు లక్ష్మణాచారికి మంజూరు అయిన రూ.28500లు, కేసాని రాములుకు మంజూరు అయిన రూ.22500ల చెక్కులను ఆ గ్రామ మాజీ సర్పంచు మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి లబి ్దదారులకు శనివారం అందజేశారు. ఈ కార క్రమంలో కాంగ్రెస్ నాయకులు కేసాని రాజు, సుర్వి ముత్యాలు, సుర్వి నరేష్, దవుల నవీన్, వర్కాల శ్రీకాంత్, కేసాని మల్లేశం, తరుణ్, దేవనగోని అంజయ్య, కేసాని స్వామి తదితరులున్నారు.

## సానిటేషన్ వర్కర్స్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడిన పురపాలికంలో విలీనమైన గ్రామ పంచాయతీల్లో రెగ్యూలర్ 101 స్కేల్ పోస్టులను పురపాలిక శాఖకు పంపిన 1 నుంచి 8 ఫారాల ప్రకారం ఏర్పడ్డ 317 పోస్టులను పురపాలిక సంఘాల్లోకి బదలాయింపు చేయాలని కోరుతూ సిఎం రేవంత్‌రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాంలకు శనివారం ఎన్ఎంఆర్ సానిటేషన్ వర్కర్స్ గ్రూప్ అద్యక్షులు కె.నర్సింహాచారి విన్నవించారు. ఆయనతోపాటు లింగాల బాలరాజు, గోవర్ధనాచారి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మిర్యాలగూడ, అగస్టు 3 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో వెలుగు చూసింది. రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి–అద్దంకి రహదారి వెంట ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు ఇచ్చినసమాచారం మేరకు పరిశీలించగా, రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడన్నారు. మృతుని వివరాలుతెలియనందున మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పాక రాజశేఖర్ యాదవ్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బీబీనగర్ చెరువులో యువకుడి మృతదేహం లభ్యం

బీబీనగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త





జీవితంపై విరక్తి చెంది హైద్రాబాద్‌లోని జూం ఉస్మానియా ప్రాంతానికి చెందిన గుగ్గిళ్ల సాయికుమార్(25) బీబీనగర్ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. మృతుడి సోదరి షాడ అలియాస్ గుగ్గిళ్ల సౌందర్య ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ నెల 1వ తేదీన ఇంటి నుంచి స్కూటీపై వెళ్లిపోయిన మృతుడు బీబీనగర్ చెరువులో శవమై కన్పించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శనివారం చెరువులో నుంచి మృతదేహాన్ని వెలికి తీసి కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## హెచ్‌పి పెట్రోల్ బంకులో చోరీ

**చిట్యాల రూరల్, అగస్టు ౦3, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి ప్రక్కన గల శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ పాయింట్ (హెచ్‌పి పెట్రోల్ బంక్)కు శుక్రవారం అర్థరాత్రి ద్విచక్రవాహనంపై వచ్చిన ముగ్గురు యువకులు రూ. 50వేల నగదు సెల్‌ఫోన్‌ను చోరీ చేశారు. బంక్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌లోకి శుక్రవారం అర్థరాత్రి ముగ్గురు యువకులపై బైక్‌పై వచ్చారు. అర్థరాత్రి రెండు గంటల సమయం కావటంతో బంకులో పనిచేసే సిబ్బంది అంతటి శివలింగం కార్యాలయం లోపల నిద్రిస్తుండగా మరొక సిబ్బంది గడకారి భరత్ బంకు ఆవరణలో నిద్రిస్తున్నారు. ఈ క్రమంలో చోరీకి వచ్చిన ముగ్గురిలో ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై బయట నిల్చున్నారు. మరో యువకుడు కార్యాలయంలోకి నేరుగా ప్రవేశించి అక్కడ నిద్రిస్తున్న సిబ్బంది అంతటి శివలింగం జేబులో ఉంచిన రూ. 45వేలు, అక్కడే చార్జింగ్ పెట్టిన సెల్‌ఫోన్‌తోపాటు అపాచ్‌లోని మరో రూ. 5వేలు అపహరించుకొని వెళ్తుండగా అలికిడికి వెంటనే నిద్రలేచి శివలింగం ప్రతిఘటించేందుకుగాను ప్రయత్నించినప్పటికి తప్పించుకొని వచ్చిన ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు కలిసి పారిపోయారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు బంకులోని సిసి కెమెరాలో రికార్డు అయ్యింది. ఈ మేరకు సిబ్బంది శనివారం చిట్యాల పోలీసులకు జరిగిన చోరీ సంఘటనపై ఫిర్యాదు చేశారు.బంకులో పనిచేసే వ్యక్తి జేబులో ఉంచిన సుమారుగా నలభై ఐదు వేలకు పైగా నగదును, ఒక సెల్‌ఫోన్ ఆయువకుడు ఎత్తుకెళ్ళాడు. వెంటనే మేల్కొని గుర్తించిన పెట్రోల్ బంక్ సిబ్బంది యువకులపై ప్రతిఘటించేందుకుగాను ప్రయత్నించినప్పటికి తప్పించుకొని వచ్చిన ద్విచక్రవాహనంపై పారిపోయారు. చోరికి సంబంధించిన దృశ్యాలు బంకులోని సిసి కెమెరాలలో రికార్డు అయ్యింది. ఈమేరకు పెట్రోల్ బంకులో పనిచేసే సిబ్బంది శనివారం చిట్యాల పోలీసులకు జరిగిన చోరీ సంఘటనపై ఫిర్యాదు చేశారు.



# దశరధ మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు




**మునగాల ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సీపీఎం నాయకులు ముంతా దశరధ మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కొక్కిరేణి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ముంతా దశరధ అంతిమ యాత్రలో పాల్గొని వారు మాట్లాడారు. ముందుగా వారి పార్థిక దేహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీపీఎం పార్టీ అభివృద్ధికి అంకితమై పనిచేసిన గొప్ప కార్యకర్త అని కొనియాడారు. గ్రామంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో దశరధ ఒక మిలిటెంట్‌గా పాల్గొనే వాడని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా సీపీఎం విధానాన్ని కట్టుబండి పనిచేసిన కార్యకర్తని ఆయన కొనియాడారు. పేద రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ నీతిగా నిజాయితీగా సీపీఎం పార్టీ కోసం తుది శ్వాస వరకు పని చేశాడని వారు తెలిపారు. ఆయన అంతిమయాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కే.సైదా, సీపీఎం సీనియర్ నాయకులు పోటు



పుల్లయ్య, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్‌లు రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంబయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరి హుస్సేన్, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిభిరం

**నడిగూడెం,ఆగష్టు03, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎస్సై అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తలసేమియా వ్యాధి చిన్నారులకు రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారని చిన్నారులు బతికేందుకు నెలకు ఒకసారి రక్తం ఎక్కిస్తే బతికేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. రక్తదానం చేయడంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేస్తే వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. సుమారు 25 యూనిట్ల రక్తాన్ని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఫౌండేషన్ అధ్యక్షుడు మేకల వీరబాబు, నాయకులు గడ్డం మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్, రామిరెడ్డి, భువనగిరి ఉపేందర్, లింగరాజు, ఉదయ్‌భాస్కర్, మల్లికార్జున్, అజయ్, విద్యాసాగర్, సుభాని, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ


**కోదాడ ప్రభాతవార్త:**
శనివారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హాస్పిటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ.. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు. ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా



తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర, గడ్డం లక్ష్మీ ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఐవీసీ పబ్బగీత, యాదారాణి చక్ర శ్రీ, మేఘనాధ్, భరత్, ఒరుగంటి నిఖిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఈలుగా ఎంపికైన మండల వాసులు





**నడిగూడెం,ఆగష్టు03, ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ శుక్రవారం ప్రకటించిన ఏఈఈ ఫలితాలలో మండలానికి చెందిన ఇరువురుయువకులు ప్రతిభను చాటి ఏఈలుగా ఎంపికయ్యారు. రామాపురం గ్రామానికి చెందిన మందుల వంశీ, బృందావనపురం గ్రామానికి చెందిన పుట్ట మహేష్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో ఏఈలుగా ఎంపికయ్యారు. చిన్న వయస్సులోనే గెజిటెడ్ స్థాయి ఉద్యోగాన్ని పొందడం ఆనందంగా ఉందన్నారు. పట్టుదలతో చదివి ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వంశీమహేష్‌ను మండల అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఏఈలుగా తమ వంతు బాధ్యతగా ప్రజలకు సేవలను అందిస్తామన్నారు. కృషి పట్టుదల ఉంటే అనుకున్నది సాధించవచ్చునని అన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**కోదాడ ప్రభాతవార్త:**
కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కౌన్సిలర్‌లతో కలిసి హైదరాబాదులో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు లేకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతుందని ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేయించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, జ్యోతి శ్రీనివాస్ యాదవ్, సుశీల రాజు, స్వామి నాయక్, లలిత తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**నడిగూడెం,ఆగష్టు03, ప్రభాతవార్త :**
మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి తెలిపారు. ముఖ్య కార్యకర్తలు, నాయకులు, మండల పార్టీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న వారంతా సమావేశానికి హాజరు కావాలని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నందున బాధ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నీటి విడుదలతో ముమ్మరంగా వరినాట్లు

**నడిగూడెం,ఆగష్టు03, ప్రభాతవార్త :**
సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని ఎడమ కాలువ కింద గ్రామాలలో రెండు రోజులుగా వరినాట్లు ఊపందుకున్నాయి. నెల రోజుల క్రితమే నారుమళ్ళను సిద్ధం చేసుకున్న రైతులు నీరు విడుదల చేయడంతో మరింత ముమ్మరం చేశారు. రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబెల్లి, రత్నవరం, తదితర గ్రామాలలో వ్యవసాయ పనులు వేగవంతం చేశారు. వారం రోజుల్లో నాట్లు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కూలీల కొరత ఉన్నప్పటికీ యంత్రాలను వినియోగిస్తున్నారు. గ్రామాలలో కూలీలు అందుబాటులో ఉండడం లేదు. పట్టణాలకు పనుల నిమిత్తం వలస పోతున్నారు. దీంతో రైతులు యంత్రాలను వినియోగించకతప్పడం లేదు. రూ.2లక్షల రుణమాఫీ కావడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఆర్థిక సహాయం రైతుల ఖాతాలో జమ చేయాలని రైతులు కోరుతున్నారు. ఏదిఏమైనప్పటికీ వారం రోజుల్లో వానాకాలం వరినాట్లు పూర్తి చేసేలా రైతులు కృషి చేస్తున్నారు.

## మునగాల కార్యదర్శిగా చంద్రశేఖర్

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా చంద్రశేఖర్ శనివారం బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్షం రోజుల్లో గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా నన్నారు. గ్రామ ప్రజలు పనులు ఉంటే నేరుగా వచ్చి తమను సంప్రదించా లన్నారు. సీజన్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అన్నారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

## ఈనెల 18న బోనాల పండుగ

**కోదాడ ప్రభాతవార్త:** ఈనెల 18న ఆదివారం పట్టణంలో ముత్యాలమ్మ తల్లి శ్రావణమాస బోనాలు పండుగ నిర్వహించనున్నట్లు రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ పెద్దలు శనివారం అమ్మవారి ఆలయ ఆవరణలో సమావేశమై నిర్ణయించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకల్లో పట్టణ ప్రజలు, మహిళలు తరలివచ్చి అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవాలన్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు వట్టివెళ్ళ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పార సీతయ్య, చింతలపాటి సైదయ్య, వేముల రాములు, కోట వెంకటేశ్వర్లరావు, గుండెల సూర్యానారాయణ, గంధం పాండు, నాగయ్య, నస్సీరు మురళి, వెంకయ్య పాల్గొన్నారు.






# పాలస్తీనాలో ఇజ్రాయిల్ హింసాత్మక మారణహోమ జ్వాలలు ఆపాలి

ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 03, ప్రభాతవార్త :* పాలస్తీనులపై ఇజ్రాయిల్ చేస్తున్న హింసాత్మక మారణ హోమాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలోని సుభాషన విగ్రహం దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పది నెలల్లో సామ్రాజ్యవాద అమెరికా సహకారంతో ఇజ్రాయిల్ సాగించిన దారుణ నరమేధంలో 40 వేలకు పైగా పాలస్థానీయుల మృత్యువాత పడ్డారని అందులో 15 వేలమంది చిన్నారులే ఉన్నారని విమర్శించారు. 90వేల మంది పైగా క్షతగ్రాతులు అయ్యారని ఇప్రజాయిల్ బాంబుల దాటికి గాజా ప్రాంతం 60 శాతం నివాస సముదాయాలు నాశనం అయ్యాయని లక్షల మంది నిరాశ్రయులు అయ్యారని ఒకవైపు శాంతి జపం చేస్తూనే ఇప్రజాయిల్‌కు ఆయుధం సాయం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై స్వదేశంలోనే నరిసనలు వెల్లివెత్తాయని అన్నారు. ఇట్లాగే యుద్ధం కొనసాగితే ఆ ప్రభావం ప్రపంచ దేశాల మధ్య మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశం ఉందని




హెచ్చరించారు. అదేవిధంగా ఈ ప్రమాదకర పరిస్థితి దాపురించకుండా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పరిశ్రమించాల్సి న కీలక తరుణం, అమెరికా ఇజ్రాయిల్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా మేధావులు అభ్యుదయ సంఘాలు సంస్థలు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, ఎండి సలీం, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహా, ఎంకన్న, అద్దంకి నరసింహా, సత్యనారాయణ, బొల్లు రవి, జిల్లా అంజయ్య, సైదాచారి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



మద్దిరాల/నూతనల్, ఆగస్టు 3 ప్రభాతవార్త: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ మద్దిరాల మండల కేంద్రంలో శనివారం కస్తూరాబ్ గాంధీ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూల్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు యువతీ, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి. సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు మెసేజ్‌లలో వచ్చే బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ఎస్ఐ మధునాయుడు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం.బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటటు వంటి అవసరమైన బ్లూలింకులను క్లిక్ చేయవద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల భారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించవద్దు అని అన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ నాగయ్య, కస్తూరాబ్ గాంధీ పాఠశాల ఎస్ఓ కె.తేజశ్రీ, కానిస్టేబుల్ చందు, హోంగార్డు పాషా కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణచారి, నాగార్జున, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

**చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త:** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చడంలో తల్లిదండ్రులు పాత్ర కీలకమని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లాపరిషత్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను, ఉపాధ్యా యుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జెడ్పి ఉన్నత పాఠశాలలోని ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు సంబంధించిన గణితశాస్త్రాన్ని గత నెల రోజులుగా ఉపాధ్యాయులు బోధించడం లేదని ఆ గ్రామస్తులు ఆగ్రామానికి చెందిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు. దీంతో ఆయన జిల్లా విద్యాధికారికి చెప్పి సమస్యను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు గణితశాస్త్రం బోధన సక్రమంగా జరిగేటట్లుగా తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఈమేరకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. భౌతిక శాస్త్రము ఉపాధ్యాయుడు ఏడో తరగతి గణితం బోధించాలని, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు ఏడో తరగతి విద్యార్థులకు గణితశాస్త్రము బోధించాలని సూచించినప్పటికి ఈ సమావేశం లో ఆ ఇరువురు ఉపాధ్యాయుల మధ్య వివాదం సద్దుమణగలేదు. సమావేశం జరుగుతున్న సమయంలోనే జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా వచ్చారు. దీంతో అప్పటికీ సమావేశంలో జరిగిన విషయాన్ని హెచ్ఎం జిల్లా విద్యాధికారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి నూతన ఈవోను కలిసి శుభాకాంక్షలు తెలిపిన షేక్ ఫయాజ్

కొండమల్లేపల్లి, ఆగస్టు 3:



కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ఈవోగా పనిచేసిన వీరబాబు బదిలీపై కనగల్ వెళ్లారు. ఆయన స్థానంలో పెద్దవూర నుండి బదిలీపై వచ్చిన డాకు నాయక్ శనివారం కొండమల్లేపల్లి నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈవో డాకు నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించిన డ్రీమ్ హోమ్ డిజైనర్ హౌస్ ప్లానర్ ఇంజనీర్ షేక్ ఫయాజ్ వారితో పాటు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు నారాయణ, సంత కాంట్రాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్, సతీష్, రామ్‌రెడ్డి, లక్ష్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన

కొండమల్లేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



ఆగస్టు 5 నుండి 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించవలసిన పరిశుభ్రత, పచ్చదనం, త్రాగునీటి వసతుల కల్పన, పరిసరాల శుభ్రత, వీధికుక్కల పట్ల పాటించాల్సి న జాగ్రత్తలు, పబ్లిక్ స్థలాలు పరిశుభ్రపర్చుట, వన మహోత్సవం తదితర కార్యక్రమాలపై కొండమల్లేపల్లి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో రాంరెడ్డి శనివారం స్థానిక గ్రామ పంచాయతీలో వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఈవో డాకునాయక్, ఎపీఎం శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా, సీసీ రమేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, వీవోఏలు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలపై బాలింతలకు అవగాహన

కొండమల్లేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట్ల రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ భారతమ్మ బాలింతల, గర్భిణీలకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాలపై అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రు పాలు తాగించడంతో పాటు ఆరు నెలల వరకు ఖచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ఆరు నెలల తరువాత అనుబంధ పోషకాహారం ఇవ్వాలని అన్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఏపీవో రామచంద్రనాయక్, టెక్నికల్ అసిస్టెంట్ యాదయ్య, ఏఎన్ఎంలు ఈరఫత్, ధనలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు
వార్త

# నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

### ..బిజెవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

*నాంపల్లి,3ఆగష్టు,ప్రభాతవార్త:*

నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో జూనియర్ కళాశాలల్లో వందలాది మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని డిగ్రీ చదువు కోవడానికి కళాశాల లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఆర్థిక స్థోమతలేనివారు తమ పిల్లలను దూరప్రాంతాల్లో డిగ్రీ కళాశాలలో చేర్పించలేక చదువును అర్థాంతరంగా నిలిపివేస్తున్నారని ఆంధోళన చెందారు.ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చొరవ తీసుకుని కళాశాల ఏర్పాటుకు సహకరించాలని



కోరారు.కళాశాల ఏర్పాటు అయ్యేవరకు విశ్రమించేదిలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ,చిరుమామిళ్ల గిరిబాబు, జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, పోలగోని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులు శివగౌడ్,మేకల శ్రీకాంత్, స్వామి, దరంసింగ్, శ్రీధర్‌రెడ్డి, శివ,లవకుమార్,నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన

### ...ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు సైదులు మాదిగ

*చందంపేట,3ఆగష్టు,ప్రభాతవార్త:*



ఏబిసిడి వర్గీకరణ సాధనకై సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక ఘటం అని,సుప్రీంకోర్టు సానుకూల తీర్పు పట్ల ఎమ్మార్పిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఎమ్మార్పిఎస్ ఉధ్యమాల ఫలితంగానే వర్గీకరణ ఫలం అందిందని అన్నారు.ఉధ్యమకారులు లాఠీచార్జీలు ,జైలు జీవితాలు,అవమానాలు ఎన్నో సహించారని, పోరాటంలో అసువులు బాసిన ఎమ్మార్పిఎస్ నాయకులకు ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.

# కొండూరులో టిబి వైద్యశిభిరం

### ..టిబి నోడల్ అధికారి ప్రేమ్‌కుమార్



*మర్రిగూడ,3ఆగష్టు,ప్రభాతవార్త:*

టిబి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వ్యాప్తిని అరికట్టాలని మర్రిగూడ మండల టిబి నోడల్ అధికారి జె. ప్రేమ్‌కుమార్ అన్నారు.శనివారం కొండూరులో ఆయన ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిధిలో టిబి క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో ప్రజలకు టిబి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి ఉన్న వ్యక్తుల తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుందని అన్నారు.వ్యాధిని ప్రాథమిక దశలోనే వైద్యుల సలహా మేరకు తెమడ పరీక్ష,ఎక్స్‌రే పరీక్ష ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకుని ఉచితంగా అందించే మందులను వాడి వ్యాధిని దూరం చేసుకోవాలని కోరారు.ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,టిబి వ్యాప్తిని అరికట్టడంలో సహకరించాలని అన్నారు. టిబి వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ శిభిరంలో పంచాయతీ సెక్రటరీ మౌనిక ,ఎఎన్ఎంలు అరుణ, సమ్మక్క ,ఆశాలు వసంత,రోజా, అంగన్వాడీ టీచర్ లక్ష్మి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుంకెట అన్వేష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

*కేతేపల్లి, ఆగష్టు 03, ప్రభాతవార్త:*



కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి కార్యాలయంలో శనివారం కలిసి రైతులకు నాణ్యమైన నమ్మకమైన విత్తనాలను సరఫరా చేస్తూ రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీని కొనసాగిస్తూ రాష్ట్రంలో రుణమాఫీ ప్రతి ఒక్కరైతుకు చెందే విధంగా కృషి చేయాలని రైతులను ఆదుకోవాలని కోరుతూ వారిని మర్యాదపూర్వకంగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, పురగిరి క్షత్రియ అసోసియేషన్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్, డిసిసి ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నర్సయ్య యాదవ్, డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్, జిల్లా బిసి నాయకులు జటంగి సైదులు యాదవ్, గోపి, కోట సైదులు, గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చండూరునుండి యాదగిరిగుట్టకు ఆర్టీసి బస్సును ఏర్పాటు చేయాలి

### ..బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

*చండూరు,3ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరునుండి పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు ఆర్టీసి బస్సును ఏర్పాటు చేయాలని నల్లగొండ డిఎంను కలిసి బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరునుండి మునుగోడు,చిట్యాల నుండి యాదగిరిగుట్టకు, అదేవిదంగా చండూరునుండి కల్వకుర్తికి , చండూరునుండి మిర్యాలగూడ, కోదాడ, దేవరకొండ తదితర ముఖ్య ప్రాంతాలకు గతంలో నేరుగా బస్సు సౌకర్యం ఉండేదని, అనేక కారణాలతో ఈ ప్రాంతాలకు బస్సులను రద్దు



చేయడం జరిగిందన్నారు.ఆర్టీసి అధికారులు తక్షణమే స్పందించి ఆయా ప్రాంతాలకు బస్సులు నడిచేవిదంగా చొరవ చూపాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, వి.సంతుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్‌బో స్కూల్లో విద్యార్థులకు ఫ్రీ స్కాలర్‌షిప్ టెస్ట్

### ..ఖాజా నవాజ్



**చింతపల్లి,3ఆగష్టు,ప్రభాతవార్త:** మండలంలోని మాల్ పట్టణ కేంద్రంలోని రెయిన్‌బో స్కూల్లో రెయిన్‌బో బెర్నర్స్‌లీ ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ హ్యాపీ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ రాజ్‌కుమార్ సావత్,లూయీస్ విన్సెంట్ ఆధ్వర్యం లో విద్యార్థులకు శనివారం స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించినట్లు రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ ఖాజా నవాజ్ తెలిపారు.ఆదివారం కూడా విద్యార్థులకు టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చింతపల్లి మండలంలోని ఆర్థికంగా వెనుకబడిన ఐదుగురు మెరిట్ విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, వెనుకబడి ఓసి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు 7,8 తరగతుల విద్యార్థులకు టెస్టుల తరువాత 8,9,10 మూడు సంవత్సరాలు ఉచితంగా చదివిస్తామని రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ ఖాజా నవాజ్ తెలిపారు.వారి వెంట ప్రిన్సిపాల్ వీరేశం,స్కూల్ సిబ్బంది ఉన్నారు.

# తల్లిపాలు శిశువుకు శ్రేయస్కరం

*చండూరు,3ఆగష్టు,ప్రభాతవార్త:*



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అన్నారు.శనివారం చండూరు మండలం కోటయ్యగూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.అప్పుడే పుట్టిన శిశువుకు వెంటనే తల్లిపాటు పట్టించాలని,6 నెలల వరకు తల్లిపాటు మాత్రమే తాగించాలని అన్నారు. కాన్పయిన కొద్దిరోజులు తల్లిపాలు పసుపురంగులో ఉంటాయని,వాటిని ముర్రుపాలు అంటారని, ఈ పాలలో ప్రోటీన్‌లు రోగనిరోధక శక్తిని పెంచే గుణం ఉంటుందని అన్నారు.ఈ పాలలో విటమిన్‌లతో పాటు ఐరన్ ఉంటుందని,బిడ్డకు సంజీవనివంటివని, అమృతంతో సమానమని అన్నారు.బిడ్డకు తల్లిపాలుమాత్రమే ఇవ్వాలని అన్నారు. తల్లిపాలవల్ల బిడ్డకు కలిగే పలు ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి,ఆశ,భవాని, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# వివేనందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

*రామన్నపేట, ఆగష్టు3 ప్రభాతవార్త*



వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, యజ్ఞ ఫౌండేషన్ సంస్ద అద్యక్షులు పాలెం వెంకటేష్‌లు సూచించారు. శనివారం పాఠశాలలోని విద్యార్దులకు సంస్ద ఆద్వర్యంలో వివేకానందుని జీవిత సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్ది ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాట మహేంధర్, నల్ల ఉదయ్‌కిరణ్, భూమిక, కాకులారం రాణాప్రతాప్‌రెడ్డిలతో పాటు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ

**చిట్యాల రూరల్, ఆగష్టు 03, ప్రభాతవార్త:**
ఎమ్మార్పిఎస్ ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణను సుప్రీం కోర్టు ఏడుగురితో కూడిన జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్ని ఇస్తూ తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని సుంకెన పల్లి గ్రామంలో ఎమ్మార్పిఎస్ నాయకులు శుక్రవారం రాత్రి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మందకృష్ణ మాదిగ 30ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ కోసం జాతిని ఏకం చేసి నిరంతరం పోరాటం చేశారని ఫలితంగా అనేక పేద కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. 30ఏళ్ళు మందకృష్ణ పోరాటం, 60 ఏళ్ళ మాదిగ జాతి ఆకాంక్ష నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కక్కిరేణి బొందయ్య, నాయకులు యాకారి మత్స్యగిరి, బద్రి సుక్కయ్య, యాకారి వెంకయ్య, యాకారి రమేష్, కక్కిరేణి రాములు, యాకరి నరసింహ, కావలి



కృష్ణ, కక్కిరేణి మల్లయ్య, యాకారి మత్స్యగిరి, అంబాల నరసింహ, మస్కు శ్రీను, కిరణ్, కావలి భీమయ్య,సామలయ్య, యాకారి గంగయ్య యాదవ్, నరేష్, చిరుమర్తి స్వామి, కక్కిరేణి బిక్షం, నవీన్ ప్రసాద్, సుందర్, శశాంక్, దినేష్, పవన్, భాస్కర్, రాకేష్, అఖిల్, కిరణ్, శివాజీ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, ఆగష్టు 03, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన వరికుప్పల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాతనర్సింహగౌడ్ హాజరై రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి ఆమె రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి, చిరగోని శ్రీశైలం యాదవ్, నాయకులు అంతటి రాజు, దొండ యాదయ్య, రూపని శంకరయ్య, కర్నాటి మల్లారెడ్డి, అరూరి నరసింహ, వరికుప్పల నర్సింహ, రాములు, చింతకింది వెంకటేష్, అంశల శ్రవణ్‌కుమార్, గోలి మహేష్, చిరగోని శ్రీశైలం, కూరాకుల సురేష్, గోలి సురేష్, అరూరి శివకుమార్, ఉమ్మెత్తల శివప్రసాద్, వరికుప్పల ప్రదీప్, బైకాని స్వామి యాదవ్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**రామన్నపేట, ఆగష్టు3 ప్రభాతవార్త**



స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మదర్‌డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు హైదబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను కలుసుకుని విహహ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, కేతెపల్లి మాజీ జెడ్పీ.టీ.సి మల్లికార్జునరావు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చినమల్లయ్యయాదవ్ ఉన్నారు.

## ఉపకులాల జనాభా ప్రాతిపదికన అమలు చేయాలి;మేడి హరికృష్ణ

**రామన్నపేట, ఆగష్టు3 ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ ఉపకులాల జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని మండలంలోని బోగారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేడి హరికృష్ణ కోరాడు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షించదగిన విషయమని, ఆ తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానూకూలంగా స్పందిస్తూ అమలు చేస్తామని హామీనివ్వడం గర్వించదగిన విషయమని, వారు పారదర్శకంగా అమలు చేయాలన్నారు. మందకృష్ణ మాదిగ ఏ.బి.సి.డి వర్గీకరణపై 23సంవత్సరాల నుండి ఎనలేని పోరాటాలు చేసారని జాతి కోసం తన జీవితాన్నే పణంగా పెట్టి వర్గీకరణ సాధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశాడు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి


**చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా అన్నారు. శనివారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి తల్లి బిడ్డకు ఇచ్చే మొదటి బహుమతి తల్లిపాలు అని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా తల్లిపాలు బిడ్డకు పట్టించడం వలన ఎలాంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని రోగనిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరళ, పుష్పలత, అంగన్వాడీ టీచర్స్ దాడి అరుణ, ఎన్. అపర్ణ, డి.జ్యోతి, సిహెచ్. శోభారాణి, కె. కృష్ణవేణి, డి. పుష్ప, ఆశా కార్యకర్తలు జయమ్మ, భాగ్య, సునీత తదితరులు

## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు చెందిన రుద్రారపు ప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందాడు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఎస్‌కె ఇబ్రహీం, జిట్ట చంద్రకాంత్, బోడ శ్రీను, పాల శివ, కుక్కల టిల్లు, చొల్లేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.






## జై గౌడ గోడ పత్రిక ఆవిష్కరణ

**నకిరేకల్ 03 ప్రభాతవార్త**



ఈ నెల 11వ తేదిన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయడానికి సన్నాహక సమావేశం గోడ పత్రికను శనివారం నకిరేకల్ గౌడ సంఘం భవనం వద్ద జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణగౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కొండ రాజేష్‌గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు లింగారపు మధుసుదన్‌గౌడ్, నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగాని రవిగౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చెవుగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, సంఘం సభ్యులు చనగాని జనార్ధన్ గౌడ్, దండెంపల్లి యాదగిరి గౌడ్, చనగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

**నకిరేకల్ 03 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం 5వ తేది నుంచి 10వ తేది వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం శనివారం నకిరేకల్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైద్య అధికారులు, ఆశా వర్కర్స్, అంగన్ వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఆగస్టు 03, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డుకి చెందిన తాపీ మేస్త్రీ రుద్రారపు రాంప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందారు. ఒకటో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చేపూరి రవీందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆగు అశోక్, జిట్టరవి, చిరబోయిన సత్తయ్య, పాల నరసింహ తదితరులు ఉన్నారు.



# తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.రజిత**

*పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు03,ప్రభాతవార్త:*

తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని,శిశువులకు జన్మనిచ్చిన తల్లులు ముర్రుపాలు తప్పనిసరి శిశువులకు తాగించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.రజిత అన్నారు,శనివారం నాడు తల్లిపాల వారోత్స వాలలో భాగంగా కొండమల్లేపల్లి ప్రాజెక్ట్ పిఏపల్లి సెక్టార్ అక్కంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6నెలల పిల్లలకు ప్రతి తల్లి అన్న ప్రసన్న కార్య క్రమాన్ని నిర్వహించాలని అన్నారు, శిశువుకు జన్మనిచ్చిన తల్లి వెంటనే ముర్రిపాలు తాగించాలని తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయన్నారు, 2సం, పూర్తి అయ్యే వరకు పిల్లలకు తల్లిపాలు కొనసాగించడం ద్వారా తల్లికి కాన్సు ఎడంతో పాటు రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని ఆమె అవగాహన కల్పించారు,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ అయ్యే పోషక ఆహారాలను తలు ్లులు,పిల్లలు



వినియోగించుకోవాలని ఆమె కోరారు,అనంతరం పిల్లలకు అన్నప్రాసన్న కార్య క్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ శేఖర్, సంఘబందం అద్యక్షరాలు మనోహరిసదానందం,ఎఎన్‌యం అన్నపూర్ణ, అంగన్వాడి టీచర్స్ దేవమణి,కవిత,శ్రావణి,ఆశావర్కర్ కవిత, కళమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

*పెన్‌పహాడ్,3ఆగష్టు,ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఇన్చార్జ్ తహసీల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మండల పరిధిలోని 29గ్రామ పంచాయతీల ప్రజలు ప్రతి సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లనవసరంలేదని, మండల స్థాయిలోనే నిర్వహించబడుతుందని తెలిపారు.ఉదయం 10:30 నుండి మద్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం జరుగు తుందన్నారు. ఇందులో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమ స్యలకు సంబందించిన ఆర్జీలు స్వీకరిస్తారని అన్నారు.తమ పరిధిలో పరిష్కా రమయ్యే సమస్యలను పరిష్కరిస్తామని, కానివాటిని ఉన్నత స్థాయి అధికారులకు సిఫారసు చేస్తామన్నారు.ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**-అవినీతి అధికారులను ఉపేక్షించేది లేదు**

**-ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్టలో శనివారం సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. మొదటిరోజు బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బొమ్మలరామారం మండలంలో 79 మందికి, తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజాపేట మండలంలో 76 మందికి, యాదగిరిగుట్ట పట్టణం, మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రూ.18వేల కోట్లతో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేరన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్లు




మాటలను వక్రీకరించి బీజేపీ నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా



ఖండిస్తున్నామన్నారు. ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం పంతులను బదిలీ చేస్తే వారికి ఇబ్బంది జరుగుతుందని, అన్ని దేవాలయాల పంతుల గురించి ప్రభుత్వ విఫ్‌గా అసెంబ్లీలో కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని అన్నారు. అదే క్రమంలో కొంతమంది ఉద్యోగులు తమకు కూడా బదిలీలు జరిగితే ఇబ్బందులు జరుగుతున్నాయని కోరడంతో వారి గురించి కూడా మాట్లాడినందుకు ప్రతిపక్షాలు ఆ మాటను తప్పుదోవ పట్టిస్తున్నాయి అన్నారు. కానీ అవినీతి అధికారులను బదిలీ చేయాలని ముందుగా కోరింది నేనే అన్నారు. అవసరమైతే సస్పెండ్ కూడా చేయాలని అన్నారు. యాదాద్రిలో నూతనంగా 1000 గదులతో సత్రం నిర్మాణం చేయాలని, సంబంధిత మంత్రిని కోరడం జరిగిందన్నారు. యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు, ఉద్యోగులను ఉపేక్షించేది లేదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు. మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా భవిష్యత్తు కార్యా చరణపై నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మందుల సామెల్, లక్ష్మీకాంతరావు, రాష్ట్ర దళిత ప్రజాప్రతినిధులు, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను వ్యాపారస్థులెవరూ ఉపయోగించరాదుః మున్సిపాల్ కమీషనర్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 3ః*



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారాస్థులెవరూ ప్లాస్టిక్ కవర్లను ఉపయో గించరాదని హాలియా మున్సిపాలిటీ కమీ షనర్ మున్వర్‌అలీ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్య క్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదించ డమైనదని కావునా వ్యాపారస్థులందరూ వారి వద్ద ఉన్న సింగిల్ యూజ్ కవర్లను ఈనెల 10వ తేదీ వరకు క్లియర్ చేసుకోవాలని లేని పక్షంలో11వ తేదీ నుంచి షాపులపై సోదాలు నిర్వహించి దొరికిన షాపుల యజమానులకు 10వేల రూపాయల జరిమాన విధిస్తామన్నారు. కావున వ్యాపారస్థులందరూ ఇట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేదానికి సహాకరించాలని కోరారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

*పెన్‌పహాడ్,3ఆగష్టు,ప్రభాతవార్త:*



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిఫా అన్నారు.శనివారం మండల పరిధిలోని మాచారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లివారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు.చంటి బిడ్డలకు బాలింత మహిళలు తప్పక తమ పాలను పట్టాలని,పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటా రన్నారు.బాలింతలు కూడా పౌష్టికాహారం తీసుకోవాలని సూచిం చారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి,గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు అంది ంచడం వల్ల శిశువుకు వ్యాధినిరోధక శక్తి పెంపొంది,బిడ్డ ఆర్యోగంగా ఎదగ డానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దేశ గాని దుర్గ,ఆశా కార్యకర్త వెంకటరమణ,గర్భిణి స్త్రీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణను పారదర్శకంగా చేపట్టాలి

*భువనగిరి ప్రభాతవార్త:*

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ద్వారా భూముల క్రమబద్ధీకరణకు జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్, రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర పంచాయతీ రాజ్ సెక్రెటరీ లోకేష్, ఉన్నతాధికారులతో కలిసి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి టీములను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పి.బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, ఆర్డీఓలు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నర్సింహ్మా, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# ఆగిన అల్పాహారం

**మొదటి పేజీ తరువాయి**

ముందుకేసి ఉదయం పూట విద్యార్ధులకు అల్పాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో బ్రేక్ఫాస్ట్ పథకాన్ని గత విద్యా సంవత్సరం అక్టోబర్‌లో ప్రారంభించారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో ఎంపిక చేసిన పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకంలో భాగంగా గత విద్యా సంవత్సరం కొద్దిరోజుల పాటు అల్పాహారాన్ని విద్యార్ధులకు అందజేశారు. పథక ఫలితాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఈ విద్యా సంవత్సరం మాత్రం నేటికి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా అల్పాహారాన్ని అందించడం లేదు. ఉదయం వేళల్లో ఖాళీ కడుపుతో పాఠశాలలకు వస్తున్న విద్యార్థుల ఆకలిని తీర్చేందుకు గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సమితి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభ్తువం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథక విషయమై చర్చకు రాకపోవడం గమనర్హం. విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభమైంది. మూడు మాసాలు కావస్తున్నప్పటికీ అల్పాహారము అందించే విషయమై వూసే లేదు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అల్పాహారము అందించే విషయమై ఆశలు వదులుకున్నారు. ఇప్పటికే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫార్మ్స్ అందజేశారు. మధ్యాహ్న భోజనం పథకం కూడా కొనసాగుతుంది. కానీ అల్పాహారం మాత్రం ముందుకు సాగడం లేదు. నల్లగొండ జిల్లాలో 1404 పాఠశాలలో, సూర్యాపేట జిల్లాలో 952 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 659 పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 79,978 మంది విద్యార్థులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 45,000 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా అల్పాహారం కోసం ఎదురుచూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో గత విద్యాసంవత్సరం అక్టోబర్‌లో 74 పాఠశాలల్లో అల్పాహారాన్ని అమలు చేశారు. ఈ విద్యా సంవత్సరం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించే విషయమై ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అల్పాహార పథకాన్ని ప్రారంభించ కపోవడంతో విద్యార్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు ప్రభుత్వ



పాఠశాలలో చదువు కుంటున్న సంగతి తెలిసిందే. వీరంతా ప్రభుత్వము అందించే సహాయంపై ఆధారపడి ఉన్నారు. ఈ క్రమంలో అల్పాహార పథకాన్ని వెంటనే ప్రారంబిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వము రోజుకొక అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నము భోజనం అందించేంతవరకు ఉదయం పూట పాఠశాలకు వచ్చిన విద్యార్థులు మధ్యాహ్న వరకు ఖాళీ కడుపులతో ఆకలి మంటతో ఉంటున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము ఆలోచన చేయాలని అభిప్రాయపడుతున్నారు. గత విద్యా సంవత్సరం అకోక్టబర్‌లో ప్రారంభించి ఈ ఏడాది ఏప్రిల్ వరకు కొనసాగించారు. అందుకు సంబంధించిన బిల్లును కూడా అధికారులు చెల్లించారు. కానీ ఈ సంవత్సరం మాత్రం అల్పాహారం అమలు ఊసే లేదు. పాఠశాలల్లో తరగతులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు జూలై మాసపు సిలబసులను పూర్తి చేశారు. ఎఫ్ఏ-1 పరీక్షలు పూర్తి చేసి మార్కులను కూడా తెలిపారు. ఆగస్టు మాసపు సిలబస్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో అల్పాహారాన్ని అందిస్తే విద్యార్థుల ఆకలి మంటలను తీర్చవచ్చని అంటున్నారు.

## సైపింగ్ మిషన్ వైడ్ అప్షన్‌తో డబ్బులు కాజేసిన అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

**రూ.1.80 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, అగస్టు 3 ప్రభాతవార్త*

మా కుటుంబ సభ్యులు..హాస్పిటల్లో ఉన్నారు మీ బంక్‌లో కార్డు స్వైప్ చేస్తాను క్యాష్ తీసుకొని..మళ్లీ స్వైపింగ్ మిషన్‌లోని వైడ్ అప్షన్ ద్వారా

..తిరిగి తమ ఖాతాల్లోకి నగదును బదిలీ చేసుకుంటూ అమాయక పెట్రోల్ పంపు వర్కర్లను మోసగిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు

పంపినట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు తెలిపారు. శనివారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోఅయన కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 2న వేములపల్లి మండలకేంద్రంలో చేపట్టిన వాహన తనిఖీల్లో పెట్రోల్ బంక్‌లో మోసాలకు పాల్పడుతున్నముఠా చిక్కిందన్నారు. ఏపిలోని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండకు చెందిన వేముల శ్రీనివాస్‌రావు, నర్సారావుపేట మండలంరావిపాల్ గ్రామానికి చెందిన అనాల శివ ఇస్పాపాలెం వద్ద పెట్రోల్ బంక్‌లో మేనేజర్‌గా పనిచేసినట్లు చెప్పారు. అయితే వీరు పెట్రోల్ బంక్‌లోపనిచేసిన అనుభవంతో స్వైపింగ్ మిషన్‌లోని వైడ్ అప్షన్ ద్వారా మళ్లీ స్వైపింగ్ మిషన్ నుండి (డెబిట్), క్రిడిట్) కార్డులోకి మళ్లీ డబ్బులు రీఫండ్అయ్యే తీరును గుర్తించినట్లు చెప్పారు వీరిద్దరూ కలిసి కొమిడిపాడుకు చెందిన కడితం



సిద్ధార్థరెడ్డి, గుత్తికొండ వాసి నేలటూరి రవికుమార్, మూలపాటి శౌరితో కలిసి గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలోని నేరేడుచర్ల, వాడపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి, తిప్పర్తి, నల్లగొండలో ప్రధాన రోడ్డు వెంటఉన్న పలు పెట్రోలు బంకుల వద్ద పెట్రోల్ పంపు వర్కర్లను నమ్మించి సుమారు రూ.3లక్షల వరకు కాజేసినట్లు తెలిపారు. వారి నుండిరూ.1.80లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, క్రెడిట్ కార్డు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు సంపినట్లు చెప్పారు.పెట్రోల్ బంక్‌ల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, వేములపల్లిఎస్ఐ విజయ్‌కుమార్‌లున్నారు.

## బి.ఆర్.ఎస్. పార్టీ ఆఫీస్‌ను వెంటనే కూల్చి వేయాలి

**అమెరికా వెళ్తున్న... వచ్చేలోగా ఆ పనైపోవాలి.**

**అక్రమ నిర్మాణాన్ని వదిలేస్తే ఎట్లా!**

**అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం**

*నల్లగొండ అర్బన్, ఆగష్టు03, ప్రభాతవార్త :*

అనుమతి లేకుండా నిర్మించిన బి.ఆర్.యస్. పార్టీ ఆఫీస్‌ను వెంటనే కూల్చి వేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోరపగఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నేను అమెరికా వెళుతున్నాను. ఈ నెల11వ తేదీ వరకు తిరిగి వస్తాను. ఆలోగా నల్లగొండ పట్టణంలో అనుమతి లేకుండా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నేలమట్ట చేయాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్‌కు ఇవ్వాల వ్యక్తిగతంగా మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డివెంకటరెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో సమావేశ మందిరం నూతన భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసేందుకు వచ్చిన ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ శాఖ నుండి అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయాలని గతంలో ఎన్నో సార్లు చెప్పిన అధికారులు పట్టించుకో వకపోవటం బాగాలేదని ఆయన సున్నితంగా కమిషనర్‌ను మంది



లించారు. తాను అమెరికా నుండి వచ్చే లోగా కార్యాలయాన్ని కూల్చేయకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయా లని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయన నల్గొండ మున్సి పల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ నిధులు 50 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ కౌన్సిల్‌హాల్ రికార్డు రూమ్ మరియు రెస్ట్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మురికి కాలువల అపరిశుభ్రత కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని, మురికి కాలవలు పొంగి పొర్లకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని ఎక్కడా మురికి కాలువలు పూడికతో పూడిపోకుండా పూడిక తీయించాలనిఆదేశించారు.అలాగే పట్టణంలో అనాధి కారిక నిర్మాణాలను ప్రభుత్వ స్థలాలలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపల్లినట్లయితే వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్, అహ్మాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, అగస్టు 3 ప్రభాతవార్త*



నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడగా మార్చాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పిలుపు నిచ్చారు. శనివారం అర్య సమాజ సేవా ప్రముఖ్ ప్రీతంరాజు అధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం రైతుబజార్‌లోని రైతులకు ప్లాస్టిక్ కవర్స్ నిషేదం గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చెరుపల్లి కరుణాకర్, గూడూరు శ్రీనివాస్, అంకెపల్లి సుధాకర్, తిప్పన వెంకట్‌రెడ్డి, రామ్‌చందర్ పాల్గొన్నారు.

## రూ.2,50,000 ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన నాయిని ముత్తయ్య అనారోగ్యం బారిన పడి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి నుండి రూ.2,50,000 ఎల్‌ఓసీని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ముత్తయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ యాదవ్, కోల రమేష్ గౌడ్ ఎమ్మెల్యే దగ్గరకు వారి కుటుంబ సభ్యులను తీసుకువెళ్లి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మందుల సామేలు తక్షణమే ఆరోగ్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2,50,000 ఎల్‌ఓసీ తక్షణమే మంజూరు చేయించి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ముత్తయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనాల తనిఖీ

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

నాగారం సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో శనివారం నాకబందిలో భాగంగా వాహనాలను తనిఖీ విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేని, ఆర్సీలు లేని, ఇన్సూరెన్స్ లేని తనిఖీ నిర్వహించారు. ఇతనికిలో బండ్లకు ఏ ఆధారాలు చూపకపోవడంతో అలాంటి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో పెట్టామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్ఐ వి.సురేష్, ఆర్ఐ నరసింహా, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో సత్తా చాటిన శతమన్యుయాదవ్

**-క్రీడాకారులు, ప్రముఖులు అభినందనలు**

మిర్యాలగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త




పుట్టగానే పువ్వు పరిమలిస్తుందన్న చందంగా మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ స్త్రీల వ్యాధి నిపుణురాలు, న్యాయవాది బట్టు రమాదేవి-వెంకటేశ్వర్లుయాదవ్ దంపతుల కుమారుడైన బట్టు శతమన్యు స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో 2024 పోటీల్లో సత్తాచాటారు. స్థానిక విశ్వభారతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న శతమన్యుయాదవ్ అండర్-9 కేటగిరిలోఇటీవల హైద్రాబాద్‌లోని బాచుపల్లిలో నిర్వహించిన ఐదవ ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభకనబర్చి కాస్య పథకాన్ని సాధించారు. చిన్నతనంలోనే స్కేటింగ్ పట్ల అభిరుచి అలవర్చుకున్న అతని పట్టుదలను చూసి తల్లిదండ్రులు ఆ విభాగంలో శిక్షణ ఇప్పించడంతో పాఠశాల జిల్లా స్థాయిలో పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా అతనిని పలువురు క్రీడాకారులు, ప్రముఖులు అభినందించారు.

## స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసా

మిర్యాలగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ ప్రణాళికబద్దంగా పనిచేస్తుందని సంఘం పట్టణ అధ్యక్షులు నడింపల్లి శ్రీరాములుగౌడ్, గౌరవ అధ్యక్షులు మచ్చ సుమన్‌లు అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద డ్రైవర్ యూనియన్ ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్‌స్కూల్ డ్రైవర్లకు మే నెల వేతన వర్తింపుతో పాటు జీతం పెంపుపై చర్చించినట్లు చెప్పారు. డ్రైవర్లుగా కొనసాగుతున్న కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పాఠశాలలబస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అలీమోద్దీన్, శ్యామ్, సైదులు, రామకృష్ణ, షకీల్, నాగరాజు, బీసం రాజు, లక్ష్మణ్, సామ కొండల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాల వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు

మేళ్లచెరువు ఆగస్ట్ 3 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం జరిగిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాలో అంగన్వాడీ సూపర్‌వైజ ర్ దేవిశెట్టి రమణ, గుగులోతు రజని మాట్లాడుతూ తల్లి పాల వల్లనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్క రు బిడ్డలకు ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆ తర్వాత 24 నెలల వరకు వివిధ పోషకాహారాలు ఇస్తూ తల్లి పాలు కూడా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళలు తమ బిడ్డలకు తప్పనిసరిగా తల్లి పాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ గ్రామాన వాడవాడలా ర్యాలీ నిర్వహించి తల్లి పాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల టీచర్లు ఉల్లి ప్రియాంక, శ్రీదేవి, లక్ష్మి, శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, వెంకటనర్సమ్మ, విక్టోరియా, విమలాదేవి, అరుణకుమారి, తిరపమ్మ, నాగేశ్వరి, నాగమ్మ, వీరమ్మ, సుమతి, రామాదేవి, నాగమల్లేశ్వరి, సునితతోపాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

**-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమాబేగం**

మిర్యాలగూనడ, ఆగస్టు 3 ప్రభాతవార్త




తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమాబేగం అన్నారు. శనివారం తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా17వ వార్డు అంగన్‌వాడీ సెంటర్‌లలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రముఖ్యపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని, పాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇస్తేతల్లి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. వ్యక్తిగతపరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్లు చిన్నమ్మ, లలిత, నర్మదా, ఎఎన్‌ఎం భాగ్యమ్మ, అంగన్‌వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 3 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని రక్షించాలని శ్రీచైతన్య విద్యా సంస్థల డిజిఎం సుధాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటి దానిని కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ, ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణరావు, డీన్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక అన్నప్రాసన కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 25వ వార్డులోని 2వ అంగన్వాడి సెంటర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సోమమ్మ మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తూ శిశువుకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాల్సిన బాధ్యతను తెలిపారు. తల్లిపాలు శిశువు అన్నింటికంటే శ్రేష్టమైన ఆహారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎండి.నసీమాబేగం, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్త సాహేరాబాను, వరలక్ష్మి, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




మిర్యాలగూడ
వార్త

## నేడు విద్యుత్ అంతరాయం

**ఎఇ అమర్‌సింగ్‌నాయక్**

మిర్యాలగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతీపురం సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా ఆదివారం యాద్గార్‌పల్లి ఇండస్ట్రీయల్ ఏరియాతో పాటు అవంతీపురం, అలగడప, సుబ్బారెడ్డిగూడెం తదితర గ్రామాల్లో ఉదయం 8:30గంటల నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుమిర్యాలగూడ రూరల్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. అందుకు విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలన్నారు.

## బీసి డిక్లరేషన్ అమలు చేయాలి

**పోలగాని వెంకటేష్‌గౌడ్**

మిర్యాలగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి డిక్లేరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం నాయకులుడిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ బిసి కులగణన చేపట్టాలని, బిసి డిక్లరేషన్ అమలు చేయాలని, 42శాతం బిసి రిజర్వేషన్ చేసినామినేటెడ్ పదవుల్లో బిసిలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అయన వెంట వెంకటయ్య, నగేష్, వెంకటేశ్వర్లు, సైదులు, రామకృష్ణ, విష్ణు, శ్రీను, సైదులులున్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించడం పట్ల హర్షం

మిర్యాలగూడ, ఆగస్టు 3 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం పట్ల విద్యార్థులు నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అమరవీరులస్థూపంవద్ద సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ రాష్ట్రంలో బిఆర్ఎస్ 10 ఏండ్లు పాలించి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనేఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. అయన వెంట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోదాటి అనిల్, అమర్‌చౌదరి, రాజునాయక్, శివ, పవన్, నాగరాజు, సతీష్, రమేష్‌లున్నారు.

సూర్యాపేట వార్త

# తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తిరుమలగిరి,3ఆగస్టు,ప్రభాతవార్త:

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి అన్నారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని 4 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించాలని,దానిలోనే రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు.6 నెలల వరకు శిశువుకు మైక్రోన్యూట్రీషన్స్ అధికంగా కలిగిన తల్లిపాలు పట్టించాలని రక్తహీనత సమస్యలురాకుండా ,అనారోగ్యాల బారిన పడకుండా దోహదపడతాయన్నారు.క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయింపుకొని అవసరమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.తల్లిపాల వల్ల శిశువుకు కలిగే ప్రయోజనాలను వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత అవసరమనా న్నారు.మధు మేహం,క్యాన్సర్ లాంటి రోగాలబారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాల న్నారు.బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు.అర్హులైన లబ్ధిదారులందరూ అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.అ ంతకుముందు



పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లీలావతి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, ఎల్లేశ్వరి ,సరిత ,శైలజ,పర్విన్,ఆశ వర్కర్,తదితరులు ఉన్నారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే శ్రేష్టం

మోతె,3ఆగస్టు,ప్రభాతవార్త:



నవజాత శిశువుకు తల్లిపాలే శ్రేష్టమని ,బిడ్డ జన్మించిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించడం బిడ్డ ఆరోగ్యం,ఎదుగుదలకు దోహద పడుతుందని సిడిపివో శ్రీవాణి అన్నారు.శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడీ 1,4 కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 6 మాసాల వరకు తప్పకుండా తల్లిపాలను బిడ్డకు పట్టించాలని సూచించారు.తల్లి పాలతో రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు అందుతాయని అన్నారు.ఈ నెల 1నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపివో సాయిగీ త,కిరణ్మయి,సూపర్వైజర్ జ్యోతి,ఎఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికిన అధికారులు

మోతె,3ఆగస్టు,ప్రభాతవార్త:



రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు రాగా, శనివారం మండల తహసీల్దార్ సంఘమిత్ర మండల పరిధిలోని సింగరేణి టోల్ ప్లాజా వద్ద వారికి స్వాగతం పలికారు.టోల్ ప్లాజావద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయగా, మంత్రులు హెలిప్యాడ్‌లో అక్కడికి చేరుకోగా వారికి పలువురు ఘనంగా స్వాగతం పలికారు.

# ఒక్కరోజు క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్,3ఆగస్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచారం గ్రామం ఆవాసం గుడిబండతండా రోడ్డులో నేడు ఒకరోజు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఆర్గనైజర్ లోడంగి విజయ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి జన్మ దినోత్సవం ఈ నెల 7న ఉన్నందున వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఒక్కరోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరెడ్డి రంగారెడ్డి, కె.వెంకన్న యాదవ్, చల్లా లింగారెడ్డి విచ్చేయనున్నట్లు కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు.టోర్నమెంటులో విజేతలకు మొదటి బహుమతి 3 వేలు,రెండవ బహుమతి 2వేలు ఇవ్వనున్నామని తెలిపారు.ఎంట్రీ ఫీజు రూ.200చెల్లించి టీం పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ.రాజేష్,కె.లింగస్వామి, కె.సంతోష్,పి.సంప త్,ఎన్.శ్రవణ్,ఎల్.విన య్,కుమార్, కె. అశోక్,ఎం.సాయి తేజ ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రెడ్డీస్ ల్యాబ్స్ పాత్ర కీలకం

తిరుమలగిరి,3ఆగస్టు,ప్రభాతవార్త:



మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో రెడ్డీస్ ల్యాబ్స్‌గ్రామాల అభివృద్ధికి పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో రెడ్డీస్ ల్యాబ్ సహకారంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిసి మాజి చైర్మన్ నరేందర్,మాజి ఎంపిటిసి అంబటి రాములుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి సహకారంతో గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,పాక్స్ మాజి చైర్మన్ గుండెబోయిన కోటేష్‌యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెబోయిన నాగేష్ యాదవ్, రామ్మూర్తి,సంతోష్,కూరపాటి సైదులు,అంబటి కృష్ణ,సింగం వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 5న దేవస్థాన భూముల కౌలు వేలం

తిరుమలగిరి,3ఆగస్టు,ప్రభాతవార్త:

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో గల శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వ్యవసాయ భూముల కౌలు వేలం ఈ నెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు దేవాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి సరికొండ నవీన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రెండు పంటల వానాకాలం,యాసంగి పంటలకు వర్తించే సాగు ఒప్పందంతో నిర్వహించే ఈ బహిరంగ వేలంలో ఆసక్తిగల రైతులు దేవాదాయ, ధర్మాదాయ నిబంధనలకు లోబడి ముందుగా నిర్ణీత ధరావత్తును చెల్లించి వేలంలో పాల్గొనాలని అన్నారు.

# అవగాహన సదస్సు

ప్రభాతవార్త, సూర్యాపేట:

స్థానిక జిల్లా కేంద్రం సూర్యాపేట గోపాలపురం నందు స్థానిక సంఘ



కాపరి రెవ డాక్టర్ పి.జాన్ మార్క్ డబ్ల్యూఎంఈ చర్చిలో సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, నియోజకవర్గ, పట్టణ అధ్యక్షుల ముఖ్యుల సదస్సు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15 తరువాత సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ నూతన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ ఇంజమూరి గబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ డాక్టర్ జలగం జేమ్స్, కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు రెవ డాక్టర్ వి.యేషయా, హుజూర్నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ డాక్టర్ మీసా దేవసహాయం, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు మందుల బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి కృషి

ప్రభాతవార్త, సూర్యాపేట:




పబ్లిక్ క్లబ్‌ను సభ్యులు, ప్రజల సహకారంతో ఫ్యామిలీ క్లబ్‌గా మారు స్తామని, నూతనంగా ఎన్నికైన పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పబ్లిక్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు శనివారం క్లబ్ ఆడిటోరియంలో నిర్వ హించారు. సూర్యాపేట ఆర్డీవో, పబ్లిక్ క్లబ్ గౌరవ అధ్యక్షులైన వేణుమాధవ్ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. క్లబ్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన క్లబ్ ప్రధాన కార్యదర్శిని నాయకులు, అభిమానులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పారిశుద్ధ్య కార్మికుని మృతి పట్ల సంతాపం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న మేళ్లచెరువు రవి శనివారం విధులు నిర్వహిస్తు ండగా ఆకస్మికంగా గుండెపోటు రా వడంతో మృతి చెందారు. రవి మృతి పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రవి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.అజీజ్ పాషా, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, సమ్మెట సుబ్బరాజు, ఎడవెల్లి వీరబాబు, రెడపంగు రాము, బిఆర్ఎస్ నాయకులు చింతిర్యాల నాగయ్య, శరత్, క్రాంతి, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

భువనగిరి రూరల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం స్థానిక బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు 15వేలు, ఇందిరమ్మ రైతు బరోసా, రైతు కూలీలకు 12వేలు ఏలాంటి షరతులు లేకుండగా ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాన రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, కర్ణాటి ధనంజయ్య, సియన్ రెడ్డి, కిసాన్ మోర్చా స్పోక్ పర్సన్ సురకంటి రంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నాస్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి

గుండాల (ప్రభాతవార్త): నవంబర్‌లో జాతీయస్థాయిలో నిర్వహించే నాస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ కోరారు. శనివారము జెడ్‌పిహెచ్‌ఎస్ గుండాలలో నిర్వహించిన నాలుగు మండలాల తెలుగు ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, కనీస అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. డీఆర్పి కందుల ఉపేందర్ ఈ సమావేశాన్ని సందర్శించి మాట్లాడుతూ.. విద్యార్థులకు లెర్నింగ్ అవుట్ కమ్స్ వచ్చేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. బాషా పండితుల నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సన్మానించారు. ఈ సమావేశానికి ఆర్పీలు కూరెళ్ళ రవి, ఆవుల వెంకటేష్, దర్శనం వెంకన్న, గుమిడేల్లి వెంకన్న, సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిడ్డల భవితకు పునాది ముర్రుపాలు

గుండాల (ప్రభాతవార్త): బిడ్డల భవితకు ముర్రుపాలు పునాదినని, ముర్రు పాలు తాగిన పిల్లలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని మోత్కూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జిఎస్ జ్యోష్ణ తెలిపారు. ఆమె శనివారం గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి రెండవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముర్రు పాలు తాగడం వలన పిల్లలకు మెదడు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని, ఆరు నెలలపాటు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని, తల్లి పాలల్లో సంపూర్ణ పోషకాలు ఉంటాయని అన్నారు. తొమ్మిది నెలల గర్భవతులకు అంగన్వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాక్ పాషా బేగం, పిహెచ్ఎన్ వనజ, ఏఎన్ఎం పర్వీన్, అంగన్వాడీ టీచర్ మహేశ్వరి, ఆశా వర్కర్‌లు రమ, నవనీత గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.




## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉండాలి

ఆలేరు (ప్రభాతవార్త):



శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని భావించడం సరైనది కాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఐక్య సంఘాల రాష్ట్ర కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఐడియా శ్రీనివాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారు పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని గౌరవించుకుంటున్నామన్నారు. ప్రతాప్ రెడ్డి గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదని, సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం కొత్త ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి వారిని గౌరవించాలని, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉంచాలని, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కమిటీ అధ్యక్షులు కస్తూరి వెంకటేష్, యువజన సంఘం జిల్లా కోశాధికారి సముద్రాల శివ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు సంపూర్ణ ప్రయత్నాలు చేయాలే

వలిగొండ (ప్రభాతవార్త): రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఉండగా గీతా కార్మికుల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు సంపూర్ణ ప్రయత్నాలు చేయలేదని గీతా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు అన్నారు. శనివారం స్థానిక శివశక్తి పిని ఫంక్షన్ హాల్‌లో పలుసం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యమాలలో పనిచేస్తూ ధర్మభిక్షం బైరు మల్లయ్య, తోట్ల మల్లార్, సుదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు గీతా వృత్తికోసం, అభివృద్ధి కోసం పోరాడి అమరులైనారు అని, వారి స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. గీతా వృత్తి అభివృద్ధి కోసం అధిక నిధుల కేటాయింపునకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. మౌళిక వసతులు లేక గీతా వృద్ధిని మానేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల అధ్యక్షులు పబ్బటి మల్లేశం, కొండూరు సత్తయ్య, అంజయ్య, పలుసం లింగం, బందారపు ధనుంజయ్య, గాజుల వెంకటేశం, గంధమల్ల గోపాల్, పలుసం చంద్రమౌళి, శంకరయ్య, లోడే మల్లేశం, మద్దెల మారయ్య తదితరులు పాల్గొన్నారు.






## స్వచ్ఛదనం పచ్చదనంను విజయవంతం చేయాలి


ఆలేరు (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం విజయవంతం చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లక్ష్మీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులలో పారిశుద్ధ్యం స్వచ్ఛతనంతో మొక్కలు నాటడంతో పచ్చదనం ఏర్పడుతుందని, మున్సిపల్ పరిధిలో 5 నుండి తొమ్మిదో తారీఖు వరకు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంకు వార్డు అధికారులు, బిల్ కలెక్టర్‌లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శారద, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాట శిలాశాసనం

ఆలేరు (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ శిలా శాసనం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ సెల్ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం పేర్కొన్నారు. రుణమాఫీ సంబరాలను పురస్కరించుకుని ఆయన మా ట్లాడ ుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి వ్యవసాయ రైతుకు తప్పకుండా అక్షరాల రెండు లక్షలు రైతు ఋణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తం వారం క్రితం రుణమాఫీ అమలులోకి తీసుకువచ్చి కానంరగెస్ అగ్రనాయకుల సహాకారంతో ముఖ్యమంత్రి చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభం చేసి ఒక లక్ష ఉన్న ఋణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూసాము అని అన్నారు. ఈనెల 15వ తేదీలోగా రూ.2లక్షలు ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని, ఇది రైతాంగానికి సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆలేరు రైతు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

తుర్కపల్లి (ప్రభాతవార్త): తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఇంజ బాబు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దేశపాండ్య లక్ష్మి, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవ చారి, పెద్ద బాలయ్య, చిన్న బాలయ్య, బర్మ పెంటయ్య, పెద్దమాతిరి రాములు, జాగిల్లపురం భూమయ్య, అల్వాల లక్ష్మయ్య, పాంగల లక్ష్మయ్య, కావలి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# ఆర్-3 కాలువలో వ్యర్థాల తొలగింపు

నేరేడుచర్ల ఆగష్టు 3 ప్రభాతవార్త

కాలువలు ఇలా సాగునీరు వెళ్లేది ఎలా అనే వార్తను ఈనెల 1న వార్త దినపత్రికలో ప్రచురితం కావడం రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేయడంతో పట్టణంలోని ఆర్ -3 కాలువ పూడిక తీత పనులను శనివారం అధికారులు చేపట్టారు. మిర్యాలగూడ-కోదాడ ప్రధాన రహదారి పక్కనే నేరేడుచర్ల పట్టణం నడిబొడ్డు నుంచి పట్టణంలోని చివరి భాగం వరకు ఆర్- 3 కాలువ ప్రవహిస్తుంది. ఈ కాలువకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, గృహాలవారుచెత్తా చెదారం పడవేస్తున్నారు. దీంతో కాలువ ఆనవాలు కోల్పోయి సాగు నీరు ప్రవహించలేనంత స్థితికి చేరుకుంది. ఈ కాలువ జాన్‌పహాడ్ మేజర్ నుంచి సుమారు 8 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. రామగిరి, చిల్లేపల్లి, దిర్శించర్ల, ముత్యాలమ్మకుంట, జగన్నాతండా, ముసొద్దుతండా, కోటయ్యగూడెం, చిల్లేపల్లి తండా తదితర గ్రామాల్లో సుమారు 4 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కాలువను ఏర్పాటు చేశారు. కాలువలో ఇష్టం వచ్చినట్లు వ్యర్థాలు వేయడంతో పంట కా లువలో సాగు నీరు సాఫీగా ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. దీంతో అధికారులు జెసిబి



సహాయంతో పూడిక తీత పనులు చేపట్టి చెత్తా చెదారాలను ట్రాక్టర్ల ద్వారా దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతిసారి సాగర్ నీటి విడుదల సమయంలో ఇలా కాలువ పూడిక తీత పనులు చేపట్టడం పరిపాటిగా మారింది. చెత్త చెదారం వేయకుండా అధికారులు శాశ్వతంగా సమస్యను పరిష్కరించి చివరి భూములకు నిరంతరం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బిడ్డకు తలిపాలే సురక్షితం

## అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

నేరేడుచర్ల ఆగష్టు 3 ప్రభాతవార్త

బిడ్డకు తలిపాలే సురక్షితమని అంగన్వాడి సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శనివారం నేరేడుచర్లలోని 3, 4, 6, సర్వాయిగూడెం మండలంలోని సోమారం అంగన్వాడి -2 కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల రాజీవ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే అరగంటలోపు ముర్రుపాలు బిడ్డకు ఇవ్వాలని, ఇది బిడ్డలకు మొదటి టీకాలాంటిదన్నారు. వ్యాధుల నుండి రక్షణ కల్పి స్తుందన్నారు. పాలు లేని బాలింతలు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే పాలు ఎక్కువగా వస్తాయని, బిడ్డకు పోత పాలు, డబ్బాపాలు పట్టే పరిస్థితి



ఇవ్వకూడదన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేమూరి నాగవేణి, తాళ్లూరి సాయి, అంగన్వాడి టీచర్లు నన్నపంగ విజయ, జయమ్మ, పావమ్మ, సరిత, వార్డుఅధికారులు అనిత, సూపర్‌వైజర్ ధనమ్మ, ఆయా ఇంజమూరి సమాదానం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ దనం -పచ్చదనం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## ఎంపిడివో అజ్గర్ అలీ

మేళ్లచెరువు ఆగష్టు 3 ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం జరిగిన స్వచ్ఛ దనం- పచ్చదనం అవగాహన సదస్సులో ఎంపిడివో అజ్గర్ అలీ మాట్లడుతూ ఈనెల 5 నుం డి 9వ తేది వరకు చేపట్టే స్వచ్ఛదనం- పచ్చదనం కార్య క్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఐదు రోజుల పాటు గ్రామ గ్రామాన నిర్వహించే ఈ కార్యక్రమాలను, బాధ్యతలను సుదీర్ఘంగా వివరించారు. మండలంలోని వెంకట రామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లా తండ, కప్పల కుంట తండా, మంగలికుంట తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా, గ్రామ పంచాయితీలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాల గురించి సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల అమలు పట్ల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండల అధికారులను కోరారు. ఈ సమావేశాల్లో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు పెద్ది శ్రీనివాసగౌడ్, డాక్టర్ ఉషారాణి, గోపి, గ్రామపంచాయితీ కార్యదర్శులు మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు



పవన్‌కుమార్, షేక్ మోసిన్, గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేం ద్రబాబు, షేక్ రషీద్. బండి రామకృష్ణ, కాంపాటి వెంక టేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, ఒరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డిలు సభల్లో మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలను వాడ వాడనా శ్రద్ధగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో అన్ని శాఖల అధికారులు, పలుశాఖల సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, అదిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ పజ్రలంతా పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్లచెరువు ఆగష్టు 3 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో దోమలను, ఈగలను పూర్తి స్థాయిలో నివారించేందుకు, సీజనల్ వ్యాధులను, విష జ్వరాలను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రతతోపాటు పశువుల కొష్టాలను, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కా ర్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, నాగరాజు, శంభమ్మ, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రహదారులు, భవనాల శాఖలో ఏఈఈగా ఎంపికైన ప్రీతి

నేరేడుచర్ల ఆగష్టు 3 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పోటీ పరీక్షల్లో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. నేటి సమాజంలో ప్రభుత్వ కొలువు సాధించడంలో మగవారితోపాటు పోటి పడి టీఎస్ పీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో రోడ్లు, భవనాల శాఖలో ఏఈఈగా ఉద్యోగం సాధించి నిరూపించింది ప్రీతి అనే యువతి. మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామా నికి చెందిన నాయిని సైదులు మణెమ్మ దంపతులు కుమార్తె నాయిని ప్రీతి చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండేది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో 1 నుంచి 10వ తరగతి వరకు గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసించింది. అనంతరం హైద్రాబాద్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేసి ఆరోరా కళాశాలలో బిటెక్ పూర్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి 2023 మేలో నిర్వహించిన పరీక్షకు హాజరై వ్రాసింది. ప్రస్తుతం టీఎస్‌పిఎస్సీ విడుదల చేసిన ఫలితాలలో రోడ్లు, భవనాలశాఖలో ఏఈఈగా ఎంపికైంది. దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రీతిని అభినందించారు.

# పవిత్రమైన చట్ట సభలలో అసభ్యకరమైన మాటలు అప్రజాస్వామికం

## రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్ల ఆగష్టు 3 ప్రభాతవార్త



పవిత్రమైన చట్ట సభలలో అసభ్యకరమైన మాటలు అప్రజాస్వామికమని ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత హౌస్ లీడర్‌కు ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా శాసన సభలో దానం నాగేందర్ మాట్లా డటంపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ఇంత దారుణమైన మాటలు బిఆర్ఎస్ నాయకులను అగౌరవంగా బయటతీరగ నీయమని దానం నాగేందర్ బూతులు తిట్టడం రాష్ట్రాన్ని కాపాడే శాసనసభ్యులు ఇలా మాట్లాడితే ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రాంసైదులు, గరిడేపల్లి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎండి.మన్సూర్ అలీ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు ఆగష్టు 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, సహస్రనామ అర్చనలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్ర వర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.

# నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచిన సీఎం

మోత్కూర్,(ప్రభాతవార్త):
అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను రెచ్చ గొట్టి, లైబ్రరీల వెంట తిరిగి ఓట్లు దండుకుని, గద్దెనెక్కిన తరువాత ఉద్యోగ క్యాలెండర్ వేస్తామని చెప్పి శుక్రవారం అసెంబ్లీలో జాబ్‌లు, లేని జాబ్ క్యాలెండర్ ప్రకటన చెయ్యడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను వివరించారు. రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని చెప్పకుండా, ఏ పరీక్ష ఎప్పుడు పెడుతాము, అర్హత అనేది తప్ప జాబ్ క్యాలెండ్ ఏమి



లేదని, అర్హత టెట్ పరీక్షలను కూడా ఉద్యోగ క్యాలెండర్‌లో ప్రకటించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. నిరుద్యోగులను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ నాయకులు చేతరాసి వెంకన్న, కురెళ్ల పరమేష్, కంచర్ల క్రాంతికుమార్, అన్నందాసు విద్యాసాగర్, కురెళ్ళ ఇంద్రశేఖర్, మొరిగాల శ్రీను, జిట్ట సాయి కుమార్, పురుగుల రమేష్, జంగ నరేష్, కురెళ్ల రమేష్, బందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

తిరుమలగిరి సాగర్, ఆగస్టు 03, (ప్రభాతవార్త):
తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఏఎన్ఎం సరిత అన్నారు. శనివారం తిరుమలగిరి (సాగర్) మండల పరిధిలోని మెగ్యాతండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిముర్రుపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాల ద్వారా పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పులమ్మ, జ్యోతి, కార్యదర్శి సోని, ఆశా కార్యకర్తలు పి. పద్మ, ఆర్. పద్మ, తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకం వర్తింప చేస్తాం

భువనగిరి రూరల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకము వర్తింప చేస్తామని తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని కొన్ని కుటుంబాలకు గృహ జ్యోతి పథకంలో సాంకేతిక కారణాలతో అమలు జరగడం లేదని, ప్రజలతో కలిసి విద్యుత్ డీఈడీఎస్ మల్లికార్జున్, ఏఈ సాయి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి కుమార్, జోగు ఆంజనేయులు, ముత్యాల రాజు, సురేష్, కిష్టయ్య, గొరెంకల లక్ష్మి, రేణుక, పద్మ, పుష్ప, గీత, జోగు మంగమ్మ, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):
మోటకొండూర్ అమ్మ పాలు అమృతంతో సమానమని, తల్లి పాలే బిడ్డకు మంచిదనే విషయం అందరికీ తెలుసు. పుట్టిన మరుక్షణం నుంచి కనీసం ఆరు నెలలైనా బిడ్డకు తల్లిపాలు పట్టాలని వైద్యాధికారి డాక్టర్ విజయ్ అన్నారు. మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని అన్నారు. తల్లిపాలలో వివిధ రకాల పోషకాలు ఉంటాయని అన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లావణ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది దేవవర, ఏఎన్ఎం ధనమ్మ, ఆశ వర్కర్ స్వరాజ్యం, చిన్న పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిఆర్పిపై అవగాహన

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిఆర్పిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయ్ పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులకు గుండెపోటు గురైన వ్యక్తులకు ప్రాణాపాయం నుండి ఎలా కాపాడాలో చేసే సిపిఆర్ ఏ విధంగా నిర్వహించారు. ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ చంద్రశేకర్, నర్సి రెడ్డి, సొసైటీ కోఆర్డినేటర్ నర్సి రెడ్డి, శాంతమ్మ, కంచర్ల వీరప్పన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండాపూర్ గ్రామానికి చెందిన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వాసాలమర్రి గ్రామానికి చెందిన దొమ్మాట రాములమ్మ, కనుక మనెమ్మ, కొండ నరసింహులు, గొరింకల రవి, కొండాపూర్ గ్రామానికి చెందిన తూటి యాదయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, మండల నాయకులు శివరాత్రి జహంగీర్, దేవరాజు పవన్ రాజు, పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల జనార్ధన్, ఆకుల శ్రీనివాస్, పోగుల నర్సింలు, మండల భాను, మచ్చ నరేష్, మచ్చ బాబు, దొమ్మాట రాజు, గడ్డమీది వేణు, చిన్నూరి అజిత్, పలుగుల యాదగిరి, మండలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

నాగారం 03 (ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మేరి మదర్ ఆఫ్ హోప్ ఉన్నత పాఠశాలలో శనివారం సిఐ రఘువీర్‌రెడ్డి మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్ ఎల్లయ్య, పాఠశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజశేఖర్

నాగార్జునసాగర్ 03 (ప్రభాతవార్త



నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా దాసరి రాజశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యాశాఖలో చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న ధారా పాండయ్యను సూర్యాపేట జిల్లా నెమిలికల్ కళాశాలకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట బాలుర కళాశాల ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న దాసరి రాజశేఖర్ నాగార్జునసాగర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై నియమితులయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేందుకు ఈ నెల 20వ తేది వరకు గడువు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. కావా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ కళాశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు నాణ్యమైన విద్య పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది నూతన ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు.

# తిరుమలగిరి (సాగర్) నూతన ఎస్ఐగా శ్రీనునాయక్ బాధ్యతల స్వీకరణ

తిరుమలగిరి సాగర్, ఆగస్టు 03, (ప్రభాతవార్త):



తిరుమలగిరి (సాగర్) నూతన ఎస్ఐగా శ్రీనునాయక్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జటావత్ లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మాజీ ఎంపీటీసీలు బీలునాయక్, హచ్చునాయక్, శౌరినాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు బాలునాయక్, నాగేందర్‌నాయక్, వెంకన్న, రమేష్, పాండు, రంగ, శంకర్‌నాయక్, హరినాయక్, నాగ, రాజులు, సక్కు, నాగేశ్వర్‌రావు, సర్దార్, భాష, వెంకటేశ్వర్లు, సామ్య, బుజ్జి, సాంబయ్య ఉన్నారు.

# రైతులెవరు సాగునీటిని మళ్లించుకోకూడదు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నాగార్జునసాగర్ నీటితో జిల్లాలోని అన్ని చెరువులు నింపనున్నన దృష్ట్యా రైతులెవరు సాగునీటిని మళ్లించుకోకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణణరెడ్డి కోరారు. శనివారం ఆయన నాగార్జునసాగర్ నీటి వినియోగంపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ మండలస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా రాష్ట్ర మంత్రులు శుక్రవారం సాగునీటిని విడుదల చేసిన దృష్ట్యా శనివారం నుండే జిల్లాలోని అన్ని ట్యాంకులను నీటితో నింపనున్నట్లు చెప్పారు. ఎడమ కాలువ ద్వారా 10 నుండి 11 వేల క్యూసెక్కుల నీటిని వదలడం జరుగుతుందని ఎక్కడైనా చెరువులు, కుంటలు తెగిపోయేందుకు లేదా గండ్లు పడేందుకు ఆస్కారం ఉంటే ముందే గుర్తించి తక్షణమే వాటిని అరికట్టాలని అన్నారు. ముఖ్యంగా రైతులెవరు సాగునీటిని తొందరపడి మళ్లించుకోవద్దని వారం రోజుల్లో అన్ని ట్యాంకులను నింపుతామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని చెరువులన్నింటిని ఒకటికి రెండుసార్లు తిరిగి పరిశీలించి ఎక్కడైనా తెగిపోయేందుకు ఆస్కారం ఉన్న చెరువులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఈ విషయాన్ని ముందే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. నిర్ధేశించిన ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ



విషయంలో స్థానిక ఇంజనీరింగ్ అధికారులు, అలాగే మండల బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. లస్కర్ లందరూ కాలువపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఒక్క చెరువు తెగిపోవడానికి వీలు లేదని ఎంపిడిఓ, తహసీల్దార్, స్థానిక సబ్ ఇన్స్‌ఫెక్టర్లు సాగర్ నీటిని సక్రమంగా వినియోగించుకోవడంలో ముఖ్య పాత్ర వహించాలని అదేవిధంగా ఆర్‌డిఓలు, డిఎస్పీలు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. సంవత్సరం తర్వాత నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని అందువల్ల రైతులు పంటలు పండించుకునేందుకు ఒక చక్కని అవకాశం అని సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవడంలో రైతులతో పాటు, ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ సాగునీటి సక్రమ నిర్వహణకు గాను పోలీస్ శాఖ తరఫున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని అంతేకాక బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలస్థాయిలో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా సహకరించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎడమ కాలువ నుండి సాగునీటి విడుదలను ప్రతిరోజు పెంచుకుంటూ పోతామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, ఆర్‌డిఓలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లు సిద్ధం చేయాలి

## హుజూర్‌నగర్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మిక పర్యటన

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 3 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 6న జరిగే మంత్రి పర్యటన ఏర్పాట్ల కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం రాత్రి హుజూర్‌నగర్‌లో ఆర్డీవో కార్యాలయంతోపాటు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస ్పత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్‌తో మాట్లాడుతూ మంత్రి ఆస్పత్రి పరిశీలనకు వస్తున్న సందర్భంగా ఆస్పత్రిలో అవసరమైన సిబ్బంది, సదుపాయాలు,ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి కావలసిన సిబ ్బంది, సదుపాయాలు విషయంలో నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు వస్తున్నందున పేద రోగులకు అందుతున్న వైద్య సేవలు ఎలా ఉన్నాయని సూపరిండెంట్‌తోపాటు రోగులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం పనితీరు ఎలా ఉందో అడిగి తెలుసుకోవడంతోపాటు మందులు అన్నిరకాలు అందుబాటులో ఉన్నాయా లేకపోతే దానికి సంబందించిన ఇండెంట్ రూపొందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు ఎక్కువ ప్రాధాన ్యత ఇస్తుండటం వల్ల ఆస్పత్రిలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన ్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైన సిబ్బంది, మందుల కోసం ప్రతే ్యకంగా నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, సూర్యాపేట ఆస్పత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డ్యూటి డాక్టర్ చెన్నానాయక్‌లు ఉన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 3 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



వానాకాలం ఈ మూడు మాసాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అ వసరం ఉన్నచోట జర సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ హను మంతు కె.జెండాగే వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. శని వారం తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మందులకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. వానాకాలం మూడు నెలలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు సంబంధించిన మందులన్నీ ఆరోగ్య కేంద్రాల్లో ఉండాలని ఆదేశించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి కేసులు ఏవైనా వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా కేసులు బయటపడితే ఆ ప్రాంతంలో జర సర్వే చేయాలని లైన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణీ కేసుల గురించి అడిగారు. ఒక్క డెలివరీ అయిన సంగతి వైద్య సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలు ఇలా నీరు పారేదెలా

## మండలంలో ఎస్సారెస్పీ కాలువలు అధ్వాన్నం పట్టించుకోని అధికారులు

మోతె,3ఆగష్టు,ప్రభాతవార్త:



మరమ్మత్తులు లేక ఎస్సారెస్పీ కాలువలు రోజురోజుకూ ఆనవాళ్లు కోల్పోతున్నాయి. మండలంలోని పలు కాల్వలకు అక్కడక్కడా ఏళ్ల క్రితం సిమెంట్ లైనింగ్ చేశారు.అప్పటి నుండి వాటి మరమ్మత్తు,పూడికతీత పనులపై అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.దీంతో దాదాపు అన్ని కాలువలలో నీరు పారకుండా చెట్లు పెరిగాయి.సిమెంట్ లైనింగ్,తూముల షట్టర్లు ఊడిపోయాయి.ప్రభుత్వ ఎస్సారెస్పీ ప్రాజెక్టునుండి నీరు విడుదల చేస్తే నీరు కిందకు రాక రైతుల ఎదురుచూపులు తప్పడంలేదు.కాలువల మరమ్మత్తులు,పూడికతీత,పిచ్చిమొక్కలను తొలగింపు పనులు చేపట్టి పూర్తి ఆయకట్టుకు నీరు అందించేలా అధికారులు దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.ప్రధాన కాలువ నుండి ఎన్ని నీళ్లు వదిలినా సమీప ప్రాంతాల రైతులకు మాత్రమే ప్రయోజనం కలుగుతోందని చివరి ఆయకట్టు రైతులు వాపోతున్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు కాలువల మరమ్మత్తులతో పాటు పిచ్చిమొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-టూటౌన్ సిఐ నాగార్జున

మిర్యాలగూడ, అగస్టు 3 ప్రభాతవార్త




విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున అన్నారు. శనివారంపట్టణంలోని మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవర్ అదేశాల మేరకు ఎస్‌పిఆర్‌స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల మిషన్ పరివర్తన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో యువత , విద్యార్థులు భవిష్యత్‌ను, అరోగ్యాన్ని కోల్పోయి మత్తులో నేరాలకు పాల్పడి జైలు జీవితం గడుపుతున్న పరిస్థితులపై విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీస్ యంత్రాంగంపనిచేస్తుందని, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, గుట్కా తదతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత విద్యనభ్యసించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వయనాడు బాధితుల కొరకు విరాళాల సేకరణ

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 3 ప్రభాతవార్త



కేరళ రాష్ట్రం వయనాడు బాధితుల కోసం హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. అకాల వర్షాల వల్ల కేరళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంతో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ఆపద సమయంలో తోటి వ్యక్తులను ఆదుకునేందుకు ప్రతి ఒక ్కరు ముందు కు రావాలని కోరారు. ఈ సందర్భంగా విరాళాల సేకరణకు మంచి స్పందన వచ్చింది. విరాళాల ద్వారా మొత్తంగా రూ.14,850లు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, తుమ్మకొమ్మయోనా, రేపాకుల వీరస్వామి, సాంబయ్య, పర్వతాలు, కాసాని వీరస్వామి, గోపరాజు, ముసిని శంభయ్య, సైదా

# ఇరుకు గదుల పాలన ఇంకెన్నాళ్ళు

మొదటి పేజీ తరువాయి

గడుస్తున్నా ఇరుకు గదులు, అద్దె భవనాల్లో పల్లె ప్రజానీక పాలన కొనసాగుతోంది. కనీసం పాలకవర్గ సభ్యులు కూర్చోని గ్రామ అబివృద్ధికి నిర్ణయం తీసుకోవాల్సిన పేరుకే ఏర్పాట్లు చేసుకోవాల్సిన వసతులు సైతం లేకపోవడంతో అద్దె భవనాలలో పల్లె పాలన కొనసాగుతున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకం ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా ... వాటి పరిధిలో నూతనంగా 561 గ్రామపంచాయతీలు నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు లేకపోవడంతో పాటు గతంలో ఉన్న గ్రామపంచాయతీలకు సైతం పక్కభవనాలు లేకపోవడంతో పరిపాలన వ్యవస్థ ఇరుకు గదుల్లో కొనసాగిస్తున్నారు. నల్గొండ జిల్లాలో 342 గ్రామాలు నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డప్పటికి అందులో 380 పంచాయతీలకు,



సూర్యాపేట జిల్లాలో 152 గ్రామపంచాయతీలు నూతనంగా ఏర్పడ్డ గ్రామాలతో పాటు గతంలో ఉన్న పంచాయతీలకు పక్కా భవనాలు లేక కొన్ని గ్రామపంచాయతీలు అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాలలోనే పాలకవర్గ సభ్యులు విధులునిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. అదే యాదాద్రి భువనగిరి 421 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 67 గ్రామపంచాయతీలు నూతనంగా ఏర్పడగా 108 పంచాయతీలకు పక్కా భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో, అద్దె భవనాల్లో , ఇతర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన భవనాలలో గత ఆరేండ్లుగా గ్రామపంచాయతీ పాలన కొనసాగుతున్నా శాశ్వతంగా భవనాల నిర్మాణాలకు దృష్టి సారించకపోతుండడంతో పరిపాలన వ్యవస్థ దయనీయంగా మారింది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ స్కీం కింద కొన్ని గ్రామపంచాయతీలకు, గ్రామపంచాయతీల భవనాల నిర్మానాలకు సుమారుగా రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. కాగా .. మంజూరైన నిధులు సకాలంలో విడుదల చేయకపోతుండడంతో మంజూరైన భవనాలను చేపట్టే కాంట్రాక్టర్‌లు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్లాడటమే కాకుండా సదరు పనులను అర్ధాంతరంగానే వదిలి వేశారు. ఫలితంగా అసంపూర్తిగా అనేక గ్రామాలలో గ్రామపంచాయతీభవనాలు యేండ్ల తరబడి నుంచి నిరూపయోగంగా గ్రామాల నడిబొడ్డున దర్శనమిస్తున్నా అటు





ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోతుండడంతో లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన పంచాయతీల భవనాల నిర్మాణాలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.ఇదిలా ఉండగా గుండాల మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీకు పక్కా భవనం లేకపోవడంతో గత ప్రభుత్వం రూ.20లక్షలతో శంకుస్థాపన చేసి సుమారుగా ఏడాది గావస్తున్నా పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో శిలాఫలాకాలకే పరిమితం అయ్యాయి. గుండాల మండలంలోని పెద్దపడిశాల, పాచిళ్ళ, గుజ్జుబావి, తదితర గ్రామాలలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనాలు నిధుల లేమితో యేండ్ల తరబడి అర్ధాంతరంగానే ఆగిపోయాయి. గత్యంతరం లేక పాచిళ్ళ గ్రామపంచాయతీ నిర్వహకులు అద్దె భవనాలలోనే పాలకవర్గ సభ్యులు కూర్చోలేని దుస్థితిలో పరిపాలన కొనసాగిస్తున్నారు. అదే గుజ్జుబావి గ్రామంలో పంచాయతీ పాలన నిర్వహించడానికి అద్దె భవనాలు లేకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పంచాయతీ పాలన కొనసాగిస్తున్న దుస్థితి లేకపోలేదు. ఇదే పరిస్థితి యాదాద్రి జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల్లో కొన్ని గ్రామాల్లో నెలకొన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధులలేమితో అర్ధాంతరంగా ఆగిపోయిన గ్రామపంచాయతీ భవనాలను తిరిగి యుద్ధప్రాతిపదికన మీద పనులు పూర్తి చేసి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంతో పాటు అద్దె భవనాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు మంజూరు చేసి పల్లె పరిపాలన సజావుగా సాగేలా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద ప్రవాహం

### గడిచిన 24 గంటల్లో 30 టిఎంసిల నీరు రాక

*నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త*

నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి రెండు రోజుల పాటు ఇలాగే వరద ప్రవాహం కొనసాగితే సోమవారం గేట్లు ఎత్తే అవకాశం. ప్రస్తుత ఇన్‌ఫ్లో 4,19,588 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 34,088 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి మట్టం 590.00 అడుగులుప్రస్తుత నీటిమట్టం 558.60 అడుగులు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టిఎంసిలుప్రస్తుత నీటి నిల్వ 229.1358 టిఎంసిలు

## కళ్యాణ లక్ష్మికి తప్పని నిధుల కొరత

### -లబ్ధిదారులు తప్పని నిరీక్షణలు

*భువనగిరి ప్రభాతవార్త:*

కళ్యాణ లక్ష్మి పథకానికి నిధుల కొరత వెంటాడుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలు పెండ్లి చేసే సందర్భంలో ప్రభుత్వం కొంత చేతను అందించాలని బృహత్కర లక్ష్యముతో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఆశయంతో మంచిదైనప్పటికీ క్షేత్రస్థాయిలో పెళ్లిళ్లు చేసుకొని పిల్లలకు జన్మనిచ్చిన లబ్ధిదారులకు మాత్రం కాసుల కొరతతో కళ్యాణ లక్ష్మి ఆర్థిక సాయం దరి చేరని పరిస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గత ఏడాది కాలంగా అనేకమంది లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి ఆర్థిక సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 412 మంది లబ్ధిదారుల దరఖాస్తులు నిధుల కొరతతో ఆర్డీవో స్థాయిలో పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా తహసిల్దార్ కార్యాలయం పరిధిలో మరికొంత మంది లబ్ధిదారుల దర ఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. కాగా అడ్డగూడూరు మండలంలో 61 మంది, ఆలేరు మండలంలో 42 మంది ఆత్మకూరు మండలంలో నలుగురు భువనగిరి మండలంలో 80 మంది, బిబినగర్ మండలంలో 26 మంది, బొమ్మలరామవరం మండలంలో 12 మంది, గుండాల మండలంలో 33 మంది, మోటకొండూరు మండలంలో 33 మంది, మోత్కూరు మండలంలో 534 మంది, రాజాపేట మండలంలో 32 మంది, తుర్కపల్లి మండలంలో 19 మంది, యాదగిరిగుట్ట మండలంలో 8 మంది చొప్పున కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల దరఖాస్తులు ఆర్డీవో స్థాయిలో నిధుల కొరతతో పెండింగ్‌లో ఉన్నట్లు విశ్వసియంగా తెలిసింది. వాస్తవంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద పెళ్లి చేసుకున్న కుటుంబాలకు లక్ష నూట పదహారు రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేది. ఇటీవల ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులు అందిన సాధి ముబారక్, వెనకబడిన కేటగిరీలకు చెందిన లబ్ధిదారులకు మాత్రం గత సంవత్సరం కాలంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిచిపోయాయి.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మొదటి పేజీ తరువాయి

రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో రూ. కోటితో ఎంఎల్‌ఏ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైన దృష్టి సారించి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కృషి చేయాలని అన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత స్వంతగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేలా విద్యార్థులకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఇందుకుగాను నల్గొండ జిల్లాలో రూ. 20 లక్షల వ్యవయంతో నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నామని భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని హైదరాబాదులో నిర్మించనున్న స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి అనుసందానం చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాశాలలో చదు వుతున్న ప్రతి విద్యార్థినికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని, కళాశాలకు ఎలాంటి వసతులు అవసరమైన సహకారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వ కళాశాలలో మంచి అధ్యాపకులు, అనుభవజ్ఞులు ఉంటారని ప్రైవేట్ కళాశాలలో అనుభవం లేని వారు ఉంటారని, అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను ఉపయోగించుకోవాలని కోరారు. నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రూ. కోటితో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడమే





కాకుండా, అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని ఒకవేళ అధ్యాపకులు లేకుంటే అధ్యాపకులను నియమించుకున్నట్లయితే ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా జీతాలు చెల్లిస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ లోపు కళాశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థినిలు కోరగా 2000 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా కెంట్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవల జాబ్ క్యాలెండర్‌ను సైతం విడుదల చేసిందని పేర్కొన్నారు. నల్గొండ పట్టణం సమీపంలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద 80 కోట్ల రూపాయల వ్యయంతో బహుళ వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టనున్నామని ఇక్కడి నుండి చదువకునే విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, పేద విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని పట్టుదల, కృషి లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందకు కదలాలని కోరారు. రాజకీయాలకతీతంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి తెలంగాణను రోల్ మోడల్గా తీర్చి దిద్దుతామని, గవర్నమెంట్ విద్యపై ఉన్న అపోహను తుడిచివేసే విధంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యాజమాన్యం కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరాజు, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్, పంచాయితీ రాజ్ డిఈ గిరిధర్, నల్గొండ ఆర్డీవో రవి, తహసీల్దార్ శ్రీనివాస్, అధ్యాపక బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవినీతి అధికారులను బదిలీ చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## -బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్




*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

యాదగిరిగుట్ట పట్టణంలో మీడియా సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా యాదగిరిగుట్ట ఆలయ ఉద్యోగుల బదిలీల విషయంలో చర్చ జరుగుతుండగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయితే ఇట్టి నిరసన కార్యక్రమం తరువాత కాంగ్రెస్ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వారే సవాళ్ల విసురుకొని వారే పాదాల వద్ద ప్రమాణాలు చేసుకోవడం ఏమిటని, ఆరోపణలు వచ్చిన ఎమ్మెల్యే మాత్రం ఇంతవరకూ స్పందించడం లేదని అన్నారు. కొండపైన అత్యంత అవినీతి అధికారులను బదిలీ చేయకపోతే మాత్రం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా శుక్రవారం గౌరవ కాంగ్రెస్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ, మా నాన్న కర్రె మల్లయ్య గత 40 ఏళ్లుగా బదిలీ లేకుండా కొండపైన ఉద్యోగం చేస్తున్నారని విమర్శించారని, కానీ ఆయన నాలుగవ తరగతి ఉద్యోగస్తుడని, ఆలయాలలో నాల్గవ తరగతి ఉద్యోగులకు బదిలీలు ఉండవనే విషయం ఆమె తెలుసుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, బీజేవైఎం పట్టణ, మండల అధ్యక్షులు బోడ బుచ్చి బాబు, గుండ్లపల్లి మధు, ఓబీసీ అధ్యక్షులు మందోజు నరేశ్, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, సుధగాని శివ, శివరాత్రి శ్రీశైలం, గాదె వంశీ, కారే శ్యామ్, శివరాత్రి వంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రి గ్రామ దేవాలయాల కమిటీ ఎన్నిక

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామంలోని పలుగుల మైసమ్మ ఉత్సవ కమిటీని గ్రామ ప్రజలు అన్ని కులాల పెద్దల సమక్షంలో గ్రామ దేవతలైన పలుగుల మైసమ్మ, తల్లి పోచమ్మ తల్లి దేవాలయాల పండుగను నిర్వహించుటకు కమిటీని ఎన్నుకున్నారు. ఈ తీర్మానం ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజల కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపబడుననని తెలిపారు. ఈ సమావేశం ఆషాఢ మొదటి వారంలో జరుపబడుతుందని, ఆ రోజునే ఉత్సవాల కార్యక్రమాలను నిర్ణయించి చర్చించి నిర్ణయాలు తీసుకోబడునని అన్నారు. అందరి సమక్షంలో ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పండుగను ఘనంగా నిర్వహించాలని అన్నారు. అయిన ఖర్చును అన్ని కులాల వారు భరించాలని, ఈ కమిటీ రెండు సంవత్సరాలు నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి తీర్మాన పత్రాలను స్థానిక తహసిల్దార్‌కు, గ్రామపంచాయతీ కార్యదర్శి, స్థానిక పోలీస్ స్టేషన్‌లకు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం

## -సృష్టిలో అందరి స్థానం భర్తీ చేసే వజ్రం కంటే విలువైనది స్నేహం

*రాజాపేట (ప్రభాతవార్త):*

సృష్టిలో అందరి కర్తవ్యాన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ వజ్రం కంటే విలువైనదిగా స్నేహం ఉంటుందని నిరూపిస్తూ పలువురు దశాబ్ద కాలాలపాటు తమ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. అమ్మలా ప్రేమను పంచి నాన్నల బాధ్యతలు నేర్పి అక్కల జాగ్రత్తలు చెప్పి తమ్ముడిలా పేజీలు పెట్టి గురువుల కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ జీవిత భాగస్వామిలా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సృష్టిలో అందరి స్థానాలను భర్తీ చేసేవాడే నిజమైన స్నేహితుడు. స్నేహమంటే భుజంపై చేయి వేసి నడవడం కాదని, ఎన్ని కష్టాల్లోనైనా వెంట ఉంటూ భుజం తట్టి ముందుకు నడిపే వాడే స్నేహితుడని, మనసులో పుట్టి మట్టిలో కలిసే వరకు తోడుండే వాడే నిజమైన స్నేహితుడని, స్నేహానికి కులం, మతం, జాతి, హోదా, వయసులో ఇలాంటివేగా ఏదీ ఉండవని కొందరు నిరూపిస్తున్నారు. ఈ సందర్భంగా రాజాపేట మండలంలో మొదటి స్థానంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, గిరెడ్డి ముకుందా రెడ్డిలు ఆరు దశాబ్దాలకు కాలంపైగా స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వారిద్దూరు పారుపల్లి గ్రామంలో జన్మించగా వారి స్నేహాన్ని చూసిన వారెవరైనా ప్రశంసిస్తారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఉద్యోగ విరమణ పొందిన బల్ల దామోదర్ వంచ ఉపేందర్ రెడ్డి బూరుగు మహేందర్ రెడ్డిలు త్రిమూర్తులుగా మంచి స్నేహితుడుగా కొనసాగుతున్నారు. వారి స్నేహాన్ని గుర్చి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో సహా అనేకమంది పెద్దలు కొనియాడి అభినందించారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి, బీరు సుదర్శన్‌లు కూడా ఆరు దశాబ్దాలకు పైగా స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. ఒకరోజు తేడాలో జన్మించినవారు ఒకటోతరగతి నుండి పూర్తి విద్యాభ్యాసం, ఒకే చోట నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా స్వగ్రామమైన రాజాపేటలోనే ఉంటూ వారి స్నేహాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాల్లో వారిద్దరూ కలిసి పనిచేస్తూ దాతృత్వాన్ని కూడా అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. 1986-87 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన రాజాపేట మండల కేంద్ర వాస్తవ్యులు పుల్లూరు ఉపేందర్ బెజిగం శ్రీనివాసులు ఉప్పల రమేష్‌లు కూడా నాలుగు దశాబ్దాల నుండి స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వృత్తిపరంగా వేరువేరుగా తమ జీవితాలను కొనసాగుతున్నప్పటికీ కనీసం వారం రోజులకు ఒసారైనా వారు కలుసుకొని స్నేహానికి మారుపేరు తామే అంటూ నిరూపిస్తున్నారు. ప్రస్తుతం స్నేహమనేది ఫోన్లకు, వాట్సాప్‌లకు మాత్రమే పరిమితమై, అవసరమున్న సమయంలో మాత్రమే మాట్లాడుకోవడం, నటించడం కొందరిలో కనిపిస్తున్నదనేది నిష్టూర నిజం, అన్ని మంచి చెడులను పంచుకునేందుకు ఆ భగవంతుడు స్నేహితుడు అనేవాడిని పుట్టిస్తూ ఉంటాడని, నిజమైన స్నేహితుడు ఉన్నవాడే అసలైన ధనవంతుడనేది అక్షర సత్యం. ప్రస్తుత ట్రెండులో స్నేహితుల దినోత్సవం ఆగస్టు మొదటి ఆదివారం వీలైన తీరులో జరుపుకుంటున్నారు.



# పంచాయితీరాజ్ ఏఈఈగా గోపి ఎంపిక

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 3 (ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ మాచారంకు చెందిన చింతలచెరువు గోపి ప్రభుత్వం ప్రకటించిన ఏఈఈ ఉద్యోగాల్లో భాగంగా పంచాయితీరాజ్ ఏఈఈగా ఎంపికయా ్యరు. గ్రామానికి చెందిన గోపికి ఏఈఈగా ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. గోపి చిన్నతనం నుంచి పట్టుదలతో చదివి మంచి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామంలో ప్రజలు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సతీమణి మృతి

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ మృతుడు చేర్యాల అంజయ్య సతీమణి చేర్యాల భారతమ్మ(72) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శనివారం స్వగ్రామమైన రేణిగుంటలో బాధపడుతూ మృతి చెందగా శనివారం స్వగ్రామమైన రేణిగుంటలో అశ్రేనయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. రాజకీయ నేపథ్యం ప్రజల సేవలో నిమగ్నమైన చేర్యాల అంజయ్య కుటుంబంపైన, అతని భార్య భారతమ్మ పైన గ్రామంలో మండలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రత్యేక అభిమానం ఉంది. అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, బంధువులు, ఆప్తులు, కుటుంబ సభ్యులు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. చేర్యాల భారతమ్మ మృతదేహంపై పూలమాలవేసి రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# స్వామివారి సన్నిధిలో అలరించిన బిజ్జాల శివాని కూచిపూడి నృత్యం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బిజ్జాల శివాని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారి కొండపైన స్వామివారి సన్నిధిలో చేసిన కూచిపూడి నృత్యం అందరి మన్ననలు అభినందనలు పొందింది. శుక్రవారం రాత్రి వరంగల్‌కు చెందిన శ్రీ శివ సాయి కూచిపూడి డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ ద్వారా దేవులపల్లి శ్రీవిద్య వారిచే చిన్నారి బీజాల శివాని నృత్య ప్రదర్శన చేసింది. రఘునాధపురం గ్రామానికి చెందిన బెజ్జాల నరసింహులు లలిత దంపతుల కూతురు అయిన శివాని ప్రదర్శన పట్ల రఘునాధపురం వాసులు, మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం ముగింపు అనంతరం దేవస్థానం తరపున బిజ్జాల శివానిని ప్రత్యేకంగా సత్కరించి నృత్య ప్రదర్శనలో మరింత పేరు ప్రఖ్యాతులు పొందాలని తెలిపారు.

# రాజాపేటలో మహిళా బృందం సామూహిక పారాయణం

*రాజాపేట (ప్రభాతవార్త):*



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి మహిళా సంఘ బృందం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంట రజిత, నంగునూరు జగదాంబ, బీరు భాగ్యలక్ష్మి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అనిత తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

## ఐటిఐలో ఖాళీ సీట్లకొరకు దరఖాస్తుల ఆహ్వానం

డిండి, ఆగస్టు 3,ప్రభాతవార్త

డిండిలో ప్రభుత్వ ఐటిఐలో కోప, డ్రాట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ(ఇంగ్లీష్) మరియు వెల్డర్ ట్రేడ్లయందు మూడవ విడత సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వీరవెల్లి రాధాకృష్ణ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది నుంచి పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు అడ్మిషన్ కొరకు ఆగస్టు 12వ తేదీలోపు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలని, హెచ్‌టిటిపి/ఐటిఐ. తెలంగాణ.జిఓవి.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నెంబర్, ఎస్ఎస్‌సి మెమో, 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు బోనోఫైడ్, కుల ధృవీకరణపత్రములు, ఈమెయిల్ ఐడి మరియు ఫోటోతో ఇంటర్నెట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

## ఎమ్మెల్యే సహకారంతో డిండి అభివృద్ధి

డిండి, ఆగస్టు 3,ప్రభాతవార్త



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సహకారంతో అన్నిరంగాల్లో డిండి మండలం అభివృద్ధిని సాధిస్తుందని డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశానుసారం శనివారం డిండి విద్యుత్‌శాఖ ఎఈ విజయ్‌ప్రకాశ్ తన సిబ్బందితో కలిసి మండలకేంద్రంలోని పలు కాలనీలలో నూతనంగా విద్యుత్ స్తంభాలను నాటారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, పొలం లక్ష్మణ్, నూకం వెంకటేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, అవుట మల్లేష్, పోషాలు, వేణు, గెల్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఈఈగా ఉద్యోగం పొందిన కానుగు నిఖిత

కట్టంగూర్,ఆగస్టు 3,ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన కానుగు విజయ వెంకన్నగౌడ్ దంపతుల కుమార్తె కానుగు నిఖిత ఇటీవల విడుదలైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించింది. ఈమేరకు శనివారం నిఖితకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను కేటాయించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిఖిత ప్రాథమిక విద్య రామన్నపేటలోని జనంపల్లి గురుకులపాఠశాలలో, ఇంటర్మీడియట్ గౌతమి జూనియర్ కళాశాలలో, ఇంజనీరింగ్ విద్యను బ్రిలియంట్ గ్రూఫ్ ఆఫ్ టెక్నికల్ ఇనిస్టిట్యూట్‌లో, ఎంటెక్‌ను ఉస్మానియా యూనివర్సిటీలో విద్యనభ్యసించింది. కాగా నిఖిత తండ్రి వెంకన్నగౌడ్ ప్రయివేట్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా తల్లి విజయ మండలంలోని అయిటిపాములలోని హైస్కూల్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగినిగా విధులను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మధ్యతరగతి చెందిన నిఖిత మంచి ఉద్యోగం సంపాదించడంపై పలువురు అభినందిస్తున్నారు.

## ఎస్సైకి ఆర్ఎంపీల శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల నూతనంగా సదిలీపై వచ్చి సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ ను మండల ఆర్ఎంపిల సంఘం సభ్యులు గ్రామీణ వైద్యులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు యం.డి.యూసుఫ్, పాల్వాయి భాస్కర్‌రావు, సిహెచ్.ధర్మయ్య, ఎస్.శ్రీనివాస్, కె.నర్సయ్య, పి.సత్తయ్య, జి.వెంకటేశ్వర్లు, కె.శంకర్, వి.నాగాచారి, పాల్వాయి ప్రసాద్, కె.నరేష్, హరికృష్ణ, మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ లయన్‌క్లబ్ ఆధ్వర్యంలో షూ పంపిణీ

కట్టంగూర్, ఆగస్టు 3,ప్రభాతవార్త



మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు శనివారం స్నేహ లయన్స్ క్లబ్ నల్లగొండ వారి సహకారంతో షూ, సాక్స్ పంపినీ చేశారు. ఈసందర్భంగా కార్యమ్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి మేక నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేసేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్‌వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ హైస్కూల్ జిహెచ్‌ఎం అంబటి అంజయ్య, అయిటిపాముల జిహెచ్‌ఎం కక్కిరేణి భద్రీనారాయణ, స్నేహ లయన్ దాత ఎర్ర అనిత, జోనల్ చైర్‌పర్సన్ లయన్ మామిడి పద్మ, లయన్ ప్రెసిడెంట్ దీపిక మదికంటి, ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ, మాజీ ఉపసర్పంచి నాగోజు వెంకటాచారి, సిఆర్‌పి రమేష్, గ్రామ కార్యదర్శి ప్రసన్నరాణి, తల్లిదండ్రులు రమేష్, లక్ష్మయ్య, హన్మంతు, అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అప్పుడే పుట్టిన శిశువులకు శ్రేష్టమైనవి

రామన్నపేట, ఆగస్టు3 ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు శ్రేష్టమైనవని డాక్టర్ అనిత సూచించారు. మండల కేంద్రంలోని 4వ అంగన్‌వాడి సెంటర్‌లో శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారుపాల్గొని మాట్లాడారు. కాన్పు అయిన వెంటనే తల్లినుండి బిడ్డకు పాలు పట్టించాలని, తల్లిపాలలో ప్రోటీన్స్, మినరల్స్, కొవ్వు, చెక్కర పదార్ధాలు ఉంటాయని తెలిపారు. ఈ పాలు పట్టించిన శిశువులకు మొదటి వ్యాధి నిరోధక టీకాలుగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం మంజుల, శోభ, అంగన్‌వాడి టీచర్ మేడి లలిత, గర్భిణీ మహిళలు, బాలింత మహిళలు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త** పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతంతో సమానం, పిల్లలకు పుట్టిన వెంటే (ముర్రుపాలు) పట్టించడంతో వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంపోదిస్తుందని అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి, సరితలు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని నార్కట్‌పల్లి -4, నెమ్మాని, నక్కలపల్లి తదితర గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడారు. నవజాత శిశువుల నుండి ఆరు నెలల పిల్లల వరకు తల్లి పాలు అందించడంవల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్, గర్భకోశ వ్యాధులు రావని ఆమె అవగాహన కల్పించారు. తల్లిపాల వల్ల లభించే లాభాలను అందిరికీ వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు పద్మ, రమాదేవి, దేవేంద్ర, కరుణ, లలిత, చంద్రకళ, వెంకటమ్మ, నాగమణి, వి.లక్ష్మి, ఉమా, అన్నపూర్ణ, సునిత, భాగ్య, లక్ష్మి, నీలిమ, చంద్రకళ, సిఆర్‌పి నాగమణి హెల్త్ స్టాఫ్ తదితరులు గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

## బొత్త ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందని బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆవుల మల్లేశం మరణించడంతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు ఆవుల లక్ష్మణ్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్, ఆలేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటు సారా, 350 కిలోల బెల్లం స్వాధీనం

- ఆటో, బైక్ సీజ్
- నలుగురిపై కేసు నమోదు



**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని చింతలపాలెం మండలం ఎ ర్రకుంట తండాకు చెందిన ధీరావత్ భానుప్రసాద్, వాంకుడోతు నరేష్, గుగులోతు రమేష్ అనువ్యక్తులు ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ నందిగామ నుండి హుజూర్‌నగర్‌కు సారా తయారీకి ఉపయోగించే బెల్లంను సరఫరా చేస్తుండగా దొండపాడు వద్ద వారినిపట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నందిగామ నుండి హుజూర్‌నగర్‌కు భానుప్రకాశ్, నరేష్, రమేష్‌లు తమ బజాజ్ ఆటో వాహనంలో సుమారు 350 కిలోల బెల్లం, 10 లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో నరేష్‌ను అరెస్ట్ చేయగా భానుప్రకాష్, రమేష్‌లు పరారయ్యారన్నారు. అలాగే మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన ధరావత్ నితిన్ నాయక్‌కు ఈ బెల్లాన్ని సప్లయ్ చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో నితిన్‌నాయక్‌ను అరెస్ట్ చేయడంతోపాటు అతని ద్విచక్ర వాహనాన్ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. వీరికి బెల్లం అమ్మినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పట్టణ వ్యాపారిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు దివ్య, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది రవి, రుక్మారెడ్డి, నాగయ్య, నాగరాజు, సంజయ్, నవీన్, మణికంఠలు ఉన్నారు.

## పార్టీని పటిష్ఠ పరచడానికి కృషి చేయాలి- శ్రీధర్



**నార్కట్‌పల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎస్‌సిలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవరమైన చోట ఉద్యమాలు చేపట్టి పార్టీని సంస్థాగతంలగా పటిష్ఠపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేయాలని ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. భారతీయ జనతాపార్టీ ఎస్.సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మండలానికి చెందిన లింగాల వీరయ్యను నియమిస్తూ నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను పూర్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరినీ కలుపుకుని పార్టీ బలోపేతానికి ప్రయత్నిస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, కొరివి శంకర్ పాల్గొన్నారు.

## తల్లిపాలే అత్యుత్తమ పౌష్టికాహారం

**చిట్యాల రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త:** నవజాత శిశువుకు తల్లిపాలు, అమృతతుల్యమైనవని పలువురు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి, ఏపూర్, ఆరెగూడెం, ఎలికట్టే వెంబావి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ తల్లిపాలపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలను తాగించాలని ఫలితంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. బిడ్డకు తల్లిపాలతో పౌష్టికాహారం పోషకాలు అందించి రోగాల నుంచి రక్షించే అమృతంగా దోహద పడతాయని వివరించారు. గర్భిణీలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, ఏఎన్ఎంలు నాగమణి, అండాలు, పార్వతి, రిబ్కా, శైలజ, హెచ్ఎంలు పంతంగి కరుణాకర్‌గౌడ్, గరిషె అంజయ్య, సుధాకర్‌రెడ్డి, అరుణ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యాయులు చేపూరి దయాకర్, రజిత, సంపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, అంగన్వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, పరమేశ్వరి, ధలనక్ష్మి, హంసమ్మ, మంగమ్మ, సునీత, సరిత, ఆశకార్యకర్త ఆమని, వాణి, చంద్రకళ, విజయ, కవిత ఆయాలు జ్యోతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.